కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 8 ఏప్రిల్ 2025

సంపుటి: 15, సంచిక: 1 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## గ్యాస్ సిలిండర్‌పై రూ.50 పెంపు

పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం



2



## లొంగిపోయిన 26 మంది మావోయిస్టులు

సత్ఫలితాలను ఇస్తున్న లోను వర్రాటు కార్యక్రమం

2



### హెచ్‌సీయూ విద్యార్థులపై

# కేసుల ఎత్తివేత

ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

కంచె గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్

టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

హైదరాబాద్ ఏప్రిల్ 7(నిఘా న్యూస్): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడిరచింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం ..మిగతా 2లో

### ప్రధాని మోడీ...

# పదవి వ్యామోహ పిశాచి

## రష్యా అధినేత పుతిన్ వలే నియంతలా దేశాన్ని పాలించాలని ప్రయత్నం

- దేశ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కల్పించేందుకు బీజేపీ యత్నం
- డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం కుట్ర
- పునర్విభజనపై రాష్ట్రాల అభిప్రాయాలు తెలుసుకోవాలి
- డీలిమిటేషన్‌పై చర్చించకుంటే చరిత్ర క్షమించదు
- డీలిమిటేషన్‌పై అసెంబ్లీలో తీర్మానం చేసేందుకు కృషి
- తెలంగాణ టూరిజం ప్లాజాలో సోమవారం అఖిలపక్ష సమావేశం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్ ఏప్రిల్ 7 (నిఘా న్యూస్): డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం కుట్ర పన్నుతోందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పునర్విభనజపై కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలతో చర్చించి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ టూరిజం ప్లాజాలో సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో పార్లమెంట్ నియోజకవర్గ పునర్విభజన దక్షిణ భారత భవిష్యత్ కార్యక్రమంలో మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిలిమిటేషన్ పై చర్చించకుంటే

**మతం పేరుతో 8 మంది ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు గెలిచినా రాష్ట్రానికి తెచ్చిన నిధులు గుండు సున్నా**

చరిత్ర క్షమించదని ఈ విషయంలో పార్టీలకు అతీతంగా కొట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డిలిమిటేషన్ పేరుతో దేశ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కల్పించేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. 1971 నాటి జనాభా లెక్కల ..మిగతా 2లో



### ప్రతి నియోజక వర్గంలో...

# వంద పడకల ఆసుపత్రి

అమరావతిలో మెగా హెల్త్ హబ్

200 ఎకరాల్లో ఏర్పాటుకు యత్నం

ప్రజల హెల్త్ వివరాలతో డిజిటల్ కార్డులు

జూన్ 15న కుప్పంలో ప్రారంభం

అమరావతి,ఏప్రిల్(నిఘా న్యూస్): అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రాజధాని అవసరాలతో పాటు,రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రలు నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం.. ప్రస్తుతం పైలట్‌గా ..మిగతా 2లో

### సింగపూర్‌తో కలసి...

# ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు



సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ ఏప్రిల్ 7 (నిఘా న్యూస్): ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని ..మిగతా 2లో

### ఒక్క రోజే 20 లక్షల కోట్లు నష్టపోయిన

# దేశీయ మార్కెట్



ముంబై ఏప్రిల్ 7(నిఘా న్యూస్): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు–, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు–, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు– పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు– ..మిగతా 2లో



### అమరావతికి కేంద్రం

# 4,285 కోట్లు విడుదల

అమరావతి నిర్మాణానికి మరోసారి శుభారంభం

అమరావతి ఏప్రిల్ 7 (నిఘా న్యూస్): రాజధాని నిర్మాణ పనులకు కేంద్రం రూ.4285 కోట్ల ..మిగతా 2లో

### తెలంగాణలో ఏడుగురు ఎమ్మెల్సీల

# ప్రమాణ స్వీకారం



హైదరాబాద్ ఏప్రిల్ 7 (నిఘా న్యూస్): హైదరాబాద్‌లోని శాసన మండలిలో ఏప్రిల్ 7న ఏడుగురు ఎమ్మెల్సీలు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన నలుగురు ఎమ్మెల్సీలతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కాంగ్రెస్ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, సీపీఐ నుంచి ఎన్నికైన నెల్లికంటి సత్యం ప్రమాణం చేశారు. వీరితో పాటు పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్య, ..మిగతా 2లో



2

గచ్చిబౌలి భూ వివాదంపై...

## ఈనెల 24కు విచారణ వాయిదా

ఫేక్ వీడియో సృష్టికర్తలకు పోలీసుల నోటీసులు

# డుంబ్రిగూడలో అడవితల్లి బాట

అరణ్యంలో డోలి బాధలను తప్పించేందుకు కృషి

గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్

అడవితల్లి బాట కార్యక్రమానికి పవన్ శ్రీకారం



విశాఖపట్టణం ఏప్రిల్ 7(నిఘా న్యూస్): గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది. నీడనిస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండి పడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ..మిగతా 2లో

ఆనాడు పదివేల ఎకరాలు అమ్మితే...

## కిషన్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదు?

సన్న బియ్యం బీజేపీ ఘనత అయితే, బీజేపీ రాష్ట్రాల్లోనూ అమలు చేయండి

లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పైనా నోరు మెదపలేదు

తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బీజేపీ

దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

2

# గ్యాస్ సిలిండర్‌పై రూ.50 పెంపు

## పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం




**న్యూఢిల్లీ ఏప్రిల్ 7(నిఘా న్యూస్):** పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కొ సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢల్లీలో వెల్లడిరచారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది.



## గచ్చిబౌలి భూ వివాదంపై ... ఈనెల 24కు విచారణ వాయిదా

### ఫేక్ వీడియో సృష్టికర్తలకు పోలీసుల నోటీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 7(నిఘా న్యూస్):** హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24 లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఎత్తివేత

మొదటి పేజీ తరువాయి...

భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.


## ప్రధాని మోడీ... పదవి వ్యామోహ పిశాచి

మొదటి పేజీ తరువాయి...

ప్రకారం ఏర్పడిన పార్లమెంటరీ నియోజకవర్గాలను కేంద్రం ఇప్పటివరకు స్తంభింపచేసిందని దీన్నే మరో 25 సంవత్సరాల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. డిలిమిటేషన్ పై అసెంబ్లీలో తీర్మానం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి ఒప్పించే ప్రయత్నం చేస్తానని చెప్పారు.

### మతం పేరుతో గెలిచి తెచ్చింది గుండు సున్నా

తెలంగాణలో మతం పేరుతో 8 మంది ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు గెలిచిన బీజేపీ రాష్ట్రానికి తెచ్చిన నిధులు గుండు సున్నా అని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. దేవుడికి, రాజకీయాలకు ముడిపెట్టే బీజేపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాల తరఫున ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడి బీజేపీ ఫాసిస్టు విధానాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. 11 సంవత్సరాలు పాలించిన నరేంద్ర మోడీ ఈ దేశానికి చేసింది ఏమీ లేదని, కుల మతాలు మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని మాత్రమే బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందన్నారు. ప్రధాని మోడీ పదవి వ్యామోహం పిశాచి అని రష్యా అధినేత పుతిన్ వలే నియంతలా దేశాన్ని పాలించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.



## తెలంగాణలో ఏడుగురు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి...

శ్రీపాల్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మరో రోజు ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, బీజేపీ నుంచి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, లక్ష్మణ్ హాజరయ్యారు.

## ఆనాడు పదివేల ఎకరాలు అమ్మితే... కిషన్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదు

**హైదరాబాద్ ఏప్రిల్ 7(నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మెదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.

## లొంగిపోయిన 26 మంది మావోయిస్టులు

**చింతూరు ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** చత్తీస్గడ్ రాష్ట్రంలో ఒకపక్క వరుస ఎన్కౌంటర్ లతో ను, మరోపక్క దిక్కుతోచని ఆదివాసి వందలాది మావోయిస్టులు ప్రభుత్వానికి లొంగిపోతూ ఉన్నారు. చతిస్గడ్ ప్రభుత్వం ఆదివాసుల కోసం లోను వర్రాటు, (ఇంటికి చేరండి) అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో లొంగి పోయిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు చొప్పున బతుకు తెరువు కోసం చెక్కుల పంపిణీ చేశారు. లోను వర్ర టు కార్యక్రమంలో భాగంగా దంతివాడ పోలీస్ అధికారులైన డిఐజి సుందర్ రాజ్ పట్యా, ఎస్పీ తమలోచనుకస్యప్, రాకేష్ కుమార్, గౌరవ రాయ్, 111,195,230,231, బెటాలియన్ల కమాండర్లు అనిల్ చక్రవర్తి, నేరబ్ యాదవ్ , రాజీవ్ కుమార్, అనిల్ కుమార్, గోపాల్ కుమార్, సునీల్ భవర్ ఎదుట లొంగి పోయారు. లొంగి పోయిన వారిలో 4.5 లక్షల రివార్డు కలిగిన ఆముదాయ ఏరియా జన మిలేషియా కమాండర్, గంపూర్ జనతన సర్కార్ అధ్యక్షుడు, కేర్కుతుల్ మిలేషియా సభ్యులు, మూడు లక్షల రివార్డు జరిగిన కమాండర్ రాజేష్ కస్యప్, లక్ష రివార్డు కలిగిన మడివి కోస ఉన్నారు. వీరందరికీ పునరావాస చర్యలు చేపడుతుందని లొంగిపోయిన వారు స్వేచ్ఛగా బతుక వచ్చని పోలీసు అధికారులు తెలిపారు.

## ఒక్క రోజే 20 లక్షల కోట్లు నష్టపోయిన దేశీయ మార్కెట్

మొదటి పేజీ తరువాయి...

దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు– ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాకులు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్ఠానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రెజ్ కన్స్యూమర్, –టె–ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా –టె–ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ, హెచ్‌సీఎల్ –టె–క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.



## సింగపూర్‌తో కలిసి... ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్య మయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ–, హాస్పిటాలిటీ–, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.

## అమరావతికి కేంద్రం 4,285 కోట్లు విడుదల

మొదటి పేజీ తరువాయి...

నిధులను విడుదల చేసింది. ఇందులో భాగంగా, ప్రపంచ బ్యాంక్ ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుండి 25 శాతం అడ్వాన్స్ నిధులు విడుదల కాగా, కేంద్ర వాటాగా రూ.750 కోట్లు చేర్చారు. అమరావతి అభివృద్ధి పునఃప్రారంభం నేపథ్యంలో, సీఆర్డీఏ 25 శాతం నిధులను ముందుగా ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు కేంద్రం త్వరితగతిన స్పందించి నిధులను విడుదల చేసింది. తద్వారా, నిర్మాణ పనులకు ఊపొచ్చింది. అమరావతి నిర్మాణానికి మరోసారి శుభారంభం కావడంతో, ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ మూడో వారంలో రాష్ట్రానికి రానున్నారు. ఆయన పర్యటన సందర్భంగా రాజధాని నిర్మాణ పనులకు అధికారికంగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి లక్షల సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో, రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. వెలగపూడి సచివాలయం సమీపంలోని 250 ఎకరాల విస్తీర్ణంలో బహిరంగ సభ కోసం వేదిక సిద్ధం చేస్తున్నారు. వీవీఐపీలు, వీఐపీల రాకపోకలకు ఇబ్బంది లేకుండా 8 ప్రధాన రూట్లను గుర్తించి రవాణా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రతి నియోజక వర్గంలో వంద పడకల ఆసుపత్రి


మొదటి పేజీ తరువాయి...

డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్ ను కుప్పంలో చేశాం.త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డ్స్ తయారు చేస్తాం.. త్వరలో పిల్లల హెల్త్ రికార్డు లను కూడా డిజిటల్ లాకర్ లో పెడతాం.ఏపీలో అందరికీ ఐడీ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో సీఎం మాట్లాడుతూ ఏపీలో వైద్యం, ఆరోగ్యంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఏపీలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడిరచారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీనిపైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడిరచారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు– వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని.. ఆశించిన ఫలితాలు మాత్రం రావడంలేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని.. అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో 100 – 300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో డయాబెటీ–స్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సీఎం అన్నారు. ఎస్సీడీ సర్వే 2.0 జరిగిందని.. ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు. 8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ విషయంలో ఆడవాళు ఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని.. దీనికి కారణం లిక్కర్ అని అన్నారు. న్యూరలాజికల్ ఇష్యూలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని. ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటు న్నార అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు. ఏపీలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పుకొచ్చారు. టాప్ టెన్ డిసీజెస్ కంట్రోల్‌కు ప్రపంచం ఏం చేస్తుందో చూశామన్నారు. ఇటీవలే ఏఐతో కూడిన న్యూట్రిషనల్ యాప్ తయారు చేశామని.. యాప్‌కు స్కోచ్ అవార్డు కూడా వచ్చిందని తలెపారు. ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారన్నారు. పొగాకు, ఆల్కహాల్, డ్రగ్స్ దూరంగా ఉంటే మంచిదన్నారు. మిల్లెట్స్, బ్రౌన్ రైస్ ఎక్కువగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. పంజాబ్ క్యాన్సర్ క్యాపిటల్ అయిందని.. దీని కౌంటర్ కోసం నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు. ఫుడ్ యాజ్ ఏ మెడిసిన్.. కిచెన్ యాజ్ ఏ ఫార్మసీ అని.. దీని వల్ల ప్రభుత్వ బడ్జెట్ కూడా తగ్గుతుందన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ నుంచే పిల్లలకు ఫుడ్ హ్యాబిట్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మానిటరింగ్, అలెర్ట్‌లు ఎప్పటికప్పుడు ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ వాహనం ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేస్తుందన్నారు సీఎం చంద్రబాబు మొత్తం 27 పరీక్షలు మొబైల్ వ్యాన్ ద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేశాం.. ఈ వ్యవస్థల రూపకల్పనకు టాటా సంస్థతో పాటు–, బిల్ గేట్స్ ఫౌండేషన్, ఏపీ మెడ్ టెక్ పార్క్ సహకరిస్తాయన్నారు. రాష్ట్రంలో ప్రభావితం చేస్తున్న 10 ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అధికారులను నియమిస్తాం. క్యాన్సర్ కు ఇప్పటికే డాక్టర్ నోరి దత్తాత్రేయుడును నియమించాం.. హెల్తీ వెల్తీ హ్యాపీ ఏపి మా ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నాం.. అన్నారు.

# డుంబ్రిగూడలో అడవితల్లి బాట

మొదటి పేజీ తరువాయి...

డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశ్కెలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు



పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటు న్నామని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపోతే అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అడుగులు పడనున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామ రాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించారు. అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసారు. 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకర మిట్టలో పర్యటించనున్నారు. అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. తర్వాత అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. గిరిజన గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల అభివృద్ధి, రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రోత్సాహంపై పవన్ కళ్యాణ్ దృష్టి సారించనున్నారు.



అమిన్ పూర్ తహసిల్దార్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన వెంకటస్వామికి స్వాగతం పలికిన డిప్యూటీ తహసీల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘునాథ రెడ్డి శ్రీమన్నారాయణ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

*–అమీన్ పూర్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):*

# చలివేంద్రాన్ని ప్రారంభించిన నెమలి




**మల్లాపూర్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ లోని నాగలక్ష్మి నగర్ కాలనీలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోయలకొండ రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రత ఒక్కసారిగా పెరగడం వలన అనేక అవసరాలకు బయటికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడుతూ ఉంటారని,వారి ఇక్కట్లను గుర్తించి జన సంచార ప్రాంతాల్లో వారి దాహం తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ సి సెల్ అడ్వైసర్ పీజీ. సుదర్శన్ ,మల్లాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బండి సంపత్ గౌడ్ మల్లాపూర్ డివిజన్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్ , ఉపాధ్యక్షులు మైథిలీ, రింకు , మల్లాపూర్ డివిజన్ ఎన్ఎస్ యుఐ ఉపాధ్యక్షులు సాయి తేజ ,నవీన్ యాసీన్ నాయుడు సాయి రామ్ గౌడ్ ,సాయి రెడ్డి ,సూరజ్ ,సాయి ,అజామ్ ,ఉపేందర్ ,సందీప్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీతారాముల ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్



**చిలుకానగర్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన సీతారామచంద్ర స్వామి కళ్యాణం. అనంతరం ఆదివారం రాత్రి ఊరేగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత పాల్గొన్నారు. కార్యక్రమంలో సుమారు 10 కాలనీల మీదుగా తాళమేళాలతో డప్పు వాయిద్యాలతో, కోలాటాల మధ్య ఊరేగింపు కొనసాగింది. గుర్రపు బగ్గిలో సాయిబాబా, పల్లకిలో సీతారామచంద్ర స్వాముల వారిని ఊరేగింపు వైభవంగా ఊరేగింపు వైభవోపేతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అధ్యక్షులు మధుకర్ రెడ్డి, గుడి కమిటీ సభ్యులు మాణిక్ ప్రభు, వేణుగోపాల్, రత్నవేలు, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన సిపిఐ నేతలు



**బోడుప్పల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బోడుప్పల్ లో వివిధ డివిజన్ లో జరుగుతున్న అనుమతులు లేని బహుళ అంతస్తులు నిర్మాణాలు, రహదారి కబ్జాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, సిపిఐ నాయకులు సిహెచ్ మోహన్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భర్తతో గొడవపడి అదృశ్యమైన వివాహిత



**మల్కాజిగిరి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** భర్తతో గొడవ పడిన ఓ భార్య తన ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన సంఘ టన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరేడ్ మెట్ డిఫెన్స్ కాలనీకి చెందిన వాచ్ మెన్ వెంపటి సుధాకర్ (32), వెంపటి రాధా (29) భార్యభర్తలు. రాధ ఈ నెల 4వ తేది రాత్రి 9 గంటలకు తన భర్తతో గొడవ పడింది. కాగా 5 వ తేదీ తెల్లవారు జామున ఉదయం 4 గంటలకు నిద్రలేచిన సుధాకర్ తన ఇంట్లో చూసేసరికి భార్య కనిపించలేదు. తన ఫ్రెండ్స్, బంధువులు ఇళ్ళలో వాకబు చేసినా ఎక్కడా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో ఆయన నేరేడ్ మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడ్ మెట్ ఎస్ ఐ వి.సైదులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన రాధ 5.9 అంగుళాలు ఎత్తు, వైట్ బ్రౌన్ కలర్ నైటీ ధరించి ఉంది. ఆమె ఆచూకీ ఎవరికైనా తెలిస్తే నేరేడ్మెట్ పిఎస్ ఫోన్ నెంబర్ 871262133 కు తెలియజేయాలని పోలీసులు కోరారు.

# నీటి సరఫరా డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

## జలమండలి జిఎంకు కార్పొరేటర్ జెరిపోతుల వినతి



**మౌలాలి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మంచినీరు సరఫరా సమస్యలపై జలమండలి జీఎం సంతోష్ కుమార్ తో సోమవారం హెచ్బీ కాలనీ మీర్పేట్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం వెంకటేశ్వర స్వామీ ఆలయం, రాజీవ్ నగర్, కృష్ణానగర్ రోడ్నం1అండ్ 7 డ్రైనేజీ, ఇంద్రనగర్ ఫేజ్-1 గాంధీ విగ్రహం వెనకాల, వేసవి కాల దృష్ట్యా మెరుగైన మంచినీటి సరఫరా కోసం మరి కొన్ని జంక్షన్ల ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ సూచించారు. కాలనీలలో మంచినీరు సరఫరా, డ్రైనేజీ సమస్యలపై జలమండలి జీఎం సంతోష్ ను కలిసి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమావేశమై కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ వినతి పత్రం అందజేశారు. తాగునీటి సరఫరా సక్రమంగా రావడం లేదని, మల్కాజిగిరి జలమండలి సిబ్బంది మెయింటెనెన్స్ చేయకపోవడం వల్ల రాఘవేంద్ర నగర్, జవహర్ నగర్ డ్రైనేజీ పైప్ లైన్ ఓవర్ ఫ్లో అయి హెచ్ బీ కాలనీ ఫేజ్-1, వెంకటేశ్వర నగర్ కాలనీ రోడ్లపై చేరి కాలనీ వాసుల ఇబ్బందులకు గురి అవుతున్నారని వివరించారు. హెచ్ బీ కాలనీ ఫేజ్-2 మురుగు నీటితో కలుషితంగా వస్తున్నాయని, సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్, ఏఈ వేణుగోపాల్, హెచ్ బీ కాలనీ ఫేజ్-1 అండ్ ఫేజ్-2 కాలనీల అధ్యక్షులు శివరాం ప్రసాద్ వెంకటాచారి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు ప్రతిరోజు విషం మింగుతున్నారు

- కల్తీ ఆహారంపై చైతన్యంతోనే ఆరోగ్యాలు పదిలం
- ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడిగా గాడిపల్లి



**మహేశ్వరం, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** సమాజంలో నేడు ప్రతి రంగంలో కల్తీ జరుగుతున్నదని దీన్ని అరికట్టడానికి వినియోగదారులు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా కన్స్యూమర్ సివిల్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సునీల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా గాడిపల్లి పరమేశ్వర్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఆహార పదార్థాలలో కల్తీ జరుగుతున్నదని దీనివల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి రాజ్య మేలుతుందని చెప్పారు సమాజం లోని వినియోగ దారులు చైతన్యమైనప్పుడే మంచి జరుగుతుంది నాకేమి పట్టనట్లు వినియోగదారులు వ్యవరించకూడదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు వినియోగదారులు సహకరించినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దనిక రాష్ట్రం నుండి తాగుబోతుల రాష్ట్రంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దీనికి ప్రభుత్వం అనురిస్తున్న విచ్చలవిడి మద్యం అమ్మకాలు, బెల్టు షాపులు నిర్వహణ కారణమన్నారు. ప్రభుత్వ ఆదాయం నెపంతో ప్రజలను తాగుబోతులుగా తయారు చేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారులు మేల్కొనవల్సిన అవసరం ఉందని పరమేశ్వర్ అన్నారు.

# డ్రైనేజీ సమస్యపై ఫిర్యాదు చేసిన సుద్దాల అశోక్ తేజ




**ఉప్పల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** బీరప్ప గడ్డ ఫేజ్ -2 కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ నాలా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీరప్ప గడ్డ పేస్- 2 వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి బెల్లం పెద్ద స్వామి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా బీరప్ప గడ్డ నుంచి శ్రీనగర్ కాలనీ మీదుగా వెళుతున్న ఓపెన్ నాలా పూర్తిగా కూడుకుపోయి డ్రైనేజీ నీరంతా రోడ్డుపై ప్రవహించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేయగా ఓపెన్ నాలను అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి కలిపారు. ప్రస్తుతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ రెండు డ్రైనేజీలు ఓవర్ ఫ్లో అవడం వల్ల డ్రైనేజీ నీరంతా కాలనీ ప్రధాన రోడ్డుపై పారుతూ అనునిత్యం ఇబ్బందులు పాలవుతున్నామని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. పిల్లలు, కుటుంబ సభ్యులు ఇళ్లల్లోకి వెళ్లాలంటే అనునిత్యం నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ ఓవర్ ఫ్లో అయిన ప్రతిసారి సిబ్బంది వచ్చి క్లీన్ చేస్తున్నా సమస్య పరిష్కారం కావడం లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు అధికారులు దృష్టి సారించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పెద్ద స్వామి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత గాయకులు సుద్దాల అశోక్ తేజ పాల్గొని కమిషనర్ కు సమస్యను వివరించారు.

# రామంతపూర్ లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



## హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి

**రామంతాపూర్ఁ, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవాన్ని (స్థాపన దివస్) సోమవారం రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నివాసం వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ సాధారణ కార్యకర్త నుంచి కుటుంబ పాలన లేకుండా ఒక ప్రధాని స్థాయి వరకు తీసుకుపోగల సత్తా భారతీయ జనతా పార్టీకి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వరరావు, నందకిషోర్ యాదవ్, రేవు నరసింహ, తాళ్ల బాలకృష్ణ, మాణిక్యం, కుమారస్వామి, మోహన్ కృష్ణ, సౌల శ్రీనివాస్, వెంపటి శీను, వల్లభ జగన్, పిల్లి శ్రీనివాస్ యాదవ్, బొడ్డుపల్లి శీను, బొడ్డుపల్లి ముత్తి,ప్రభాకర్ రెడ్డి, బొడ్డుపల్లి భీమ్, శైలేందర్, సుధాకర్, నారాయణదాసు, తంబల్ రవి, దయాకర్ రెడ్డి, పర్వతాలు, వెంపటి రాము, ధీరజ్, బద్రి, వేముల తిరుపతయ్య, మహేశ్వర్ రెడ్డి, రాములు,మహిళా తాళ్ల మంగ, శీలం సుధా, స్వర్ణ షిండే, వీణ, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మరచిన కాంగ్రెస్

## ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మర్రి




**అల్వాల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ఈ నెల 21 వ తేదీన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి అధ్యక్షతన సికింద్రాబాద్ నియోజకవర్గంలో జరగ బోయే ప్లీనరీ సమావేశానికి సంబంధించిన పోస్టర్ ను సోమవారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బోయిన్ పల్లి లోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మల్కాజ్గిరి నియోజకవర్గ ఫోరం అధ్యక్షులు పుట్నాల కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్లు చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల భాగంగా పొందుపరిచిన ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్స్ సౌకర్యం అందచేస్తామని హామీనిచ్చిందన్నారు. దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు ఉద్యమకారుల అంశంపై ప్రభుత్వం స్పందించ కపోవడం, స్పష్టమైన ప్రకటన రాకపోవడం ఉద్యమ కారులలో తీవ్ర అసంతృప్తిని కల్గించిందన్నారు. ఉద్యమ కారులకు ఎల్లప్పుడు తన సహకారం ఉంటుందని తెలియజేశారు. ఉద్యమ కారుల ప్లీనరీకి తాను హాజరవుతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో 134 డివిజన కార్పొరేటర్ విజయశాంతి, ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ స్వామి, అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్, ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దయానంద్, టఫ్ ప్రతినిధి భాస్కర్, శ్రీధర్, ఆదేపు శివ్ కుమార్ నేత, ఫోరం సభ్యులు సత్యనారాయణ, మంద శోభన్ బాబు, ముత్యాలు, బంగారు మల్లేష్ చారి, సుధీర్, సతీష్, వెంకటేష్, యాదవ్, సరిత, రమేష్ ఆంజనేయులు, గణేష్, శ్యాం కుమార్, శ్రీపాల్, రమేష్ చారి హనుమాన్ చారి, జామ మహేందర్, చలిమల మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాశమైలారంలో మల్లన్న కళ్యాణం



**పటాన్ చెరు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** మండలంలోని పాశమైలారం గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, శాంతి సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




**ఉప్పల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జంతుశాస్త్ర విభాగం, ఎన్ ఎస్ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, జంతుశాస్త్ర విభాగాధిపతి డా.ఎ.రవిప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమనీ, పెను భారమవుతున్న ఆరోగ్య వ్యయాలపై ఆందోళన వ్యక్తం చేయగా, వైస్ ప్రిన్సిపాల్ మానసిక ఆరోగ్య పరిరక్షణకీ తగు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత మహిళలు, గర్భస్థ శిశువుల సంక్షేమంపై తగు సూచనలు చేయగా, ఆంగ్ల సహాచార్యులు డా.జి.తిరుపతయ్య యోగా, వ్యాయామ ప్రాధాన్యతని తెలిపారు. విద్యార్థినులు నవ్యశ్రీ సమతుల ఆహారం గురించి, విజయలక్ష్మి విశ్రాంతి- నిద్ర,జీవనశైలి గురించి, ఎండి.సనా వాతావరణ పరిస్థితులు- ఆరోగ్యం అనే అంశంపై ప్రసంగించారు. రాజనీతిశాస్త్ర సహాయాచార్యులు పి.విజయకుమార్ సకారాత్మక ఆలోచనలు- ఆరోగ్యం అనే అంశంపై ప్రసంగించగా, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ ఆధ్యాత్మిక ఆలోచనలు - ఆరోగ్య ప్రభావం అనే అంశంపై ప్రసంగించారు.

# కుంగ్-పూతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

## ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్



**ధర్మపురి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** విద్యార్థులు కుంగ్-పూ నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందడంతోపాటు,ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ధర్మారంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ -పూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడు కోవడంతో పాటు,ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరు మార్షల్ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. కుంగ్ -పూ నేర్చుకోవడం వల్ల దేహ దారుఢ్యంతో పాటు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈసధర్భంగా 120 మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ రుప్లా నాయక్,డ్రాగన్ స్వార్డ్ కుంగ్ - ఫు అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు,జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్,సీనియర్ మాస్టర్లు,శ్రీనివాస్,హరికృష్ణ, ప్రసాద్, చందు,లింగంపల్లి రమేష్, వెంకటస్వామి విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న సార్ జాంబీ మూవీ



**ఆర్కేపురం, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** హైదరాబాదులో అనేక ప్రాంతాలలో షూటింగ్ పూర్తి చేసుకొని త్వరలో ప్రజలముందుకి సార్ జాంబీ సినిమా రానున్నట్లు హీరో గూడుగుంట్ల మహేష్ ఆదివారం తెలిపారు. ఈ సినిమాకి రచనా దర్శకత్వం ఎన్ ఎన్ రాజు, ప్రొడ్యూసర్స్ ఎం నాగేశ్వరరావు, ఎన్ ఎన్ రాజు, డి.ఓ.పి ఎం. ఎన్ రావు, మ్యూజిక్ డైరెక్టర్ జి. డేవిడ్, ఎడిటర్ డి.నరేష్, లిరిక్స్ అనిశెట్టి సాంబ, పీఆర్వో అప్పాజీ. ధీరజ్, ఎస్.ఎఫ్.ఎక్స్ -వి.ఎఫ్.ఎక్స్ వంశీ కందాల, 5.1 మిక్సింగ్ శ్రీనివాసరావు. కె, లైన్ ప్రొడ్యూసర్ రోహన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ దేవాంశ్, పోస్ట్ ప్రొడక్షన్-విజన్ స్టూడియో ద్వారా నియమించినట్లు తెలిపారు. అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తుందని, ఈ సినిమాని ప్రజలు ఆదరించాలని కోరారు.



రుడా చైర్మన్, రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సోమవారం ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికిపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

-కోరుకొండ, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):

## పటాన్‌చెరులో ఆత్మ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథులుగా హాజరైన నిర్మల, కాట దంపతులు



**పటాన్‌చెరు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** పటాన్‌చెరు డివిజన్ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ నూతన చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్ ఎల్.శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు షేక్ ఫయాజ్, పి.మధుసూదన్ రెడ్డి, జి.సంజీవ, పీ.భిక్షపతి, కె.రాజు, పి.శ్రీనివాస్, పి.సత్యనారాయణ, బి.నర్సింలు, పి.నరేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, వై.సుజాత, బి.సౌందర్య, కె.వసంత, పి.కవిత, ఎం.మునీర్, టి.శంకర్, పి.లక్ష్మారెడ్డి, ఎం.లక్ష్మి, పి.శ్రీనివాస్ రెడ్డి, కె.రేనమ్మ, బి. రోహిణి, మన్నె రవీందర్, బి.చంద్రకళ, ఎన్.శ్రీనివాస్ రెడ్డి తదితరులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఈత కొట్టడంతో.. వ్యాధులు దూరమై శరీరం దృఢంగా మారుతుంది


### స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ఈతతో అనేక వ్యాధులు దూరమై శరీరం దృఢంగా మారుతుందని ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ కొత్తపేట్ మెయిన్ రోడ్డులో జల్పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అబ్దుల్లా బిన్ గాలిబ్ నూతనంగా నిర్మించిన బిన్ గాలిబ్ స్విమ్మింగ్ పూల్ ను ఎమ్మెల్యే సబితా రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ స్విమ్మింగ్ నేర్చుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రమాదవశాత్తు ఎప్పుడైనా నీటిలో పడిపోతే తనకు తాను రక్షించు కునేందుకు ఈత ఎంతో గాను దోహదపడుతుందన్నారు. ఈత కొట్టడం ద్వారా అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. శరీరంలో ప్రతి భాగానికి వ్యాయామం అందించే క్రీడల్లో 'ఈత' అతి ముఖ్యమైనదన్నారు. నిత్యం ఈత కొట్టడం ద్వారా శరీరంలో ఉన్న కేలరీలను బర్న్ చేయడానికి సహాయ పడుతుందన్నారు. అనేక వ్యాధులు నయమై శరీరాన్ని దృఢంగా ఉంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖైసర్ బామ్, సూరెడ్డి కృష్ణారెడ్డి, షేక్ అఫ్జల్, మన్సూర్ అలీ, ఇసుకమూరి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

### టీడీపీ నాయకురాలు, సోషల్ యాక్టివిస్ట్ తయిబా తస్మిన్



**చార్మినార్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ వ్యాయామం, నడక చేయడం వల్ల తమ ఆరోగ్యాలను కాపాడు కోవచ్చని టీడీపీ సీనియర్ నాయకురాలు, సోషల్ యాక్టివిస్ట్ తయిబా తస్మిన్ అన్నారు. పాతబస్తీ అలియాబాద్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ వ్యాధులపై ఏర్పాటు చేసిన అవగాహన శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఆరోగ్య వ్యాధులపై నిర్విరామంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తూ వైద్య సేవలందిస్తున్న కటికం రోజాను సేవా పురస్కారంతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ నాయకుడు కాశమని శ్యామ్ రావు ముదిరాజ్, ఫూల్ బాగ్ చమన్ ప్లేగ్రౌండ్ సీనియర్ సిటిజెన్లు కే.హనుమంత్ రెడ్డి నరేందర్ రెడ్డి, టీడీపీ నాయకుడు బివై.శ్రీకాంత్, జి.నవీన్ కుమార్, కిరణ్ చారి, ఆంజనేయులు చారి, ఆసుపత్రికి సిబ్బంది సత్య, రాణి, ఎం.నిర్మల రాణి, డి.వనిత, ఎ.గాయత్రి, సుమలత వంశీకృష్ణ, కే.నర్సింగరావును సన్మానించి అభినందనలు తెలిపారు.

# రోగాలను వ్యాప్తి చేస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ లు

- సదాశివపేటలో మినరల్ వాటర్ దందా
- నిత్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం
- కనీస ప్రమాణాలు ఎక్కడా కనిపించవు



**సంగారెడ్డి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ఓ వైపు బగ బగ మంటున్న బానుడు, వేసవి కాలం మొదలు కాగానే సంగారెడ్డి సదాశివపేట పట్టణాల్లో నీటి మాఫియా రెక్కలు వచ్చాయి. మినరల్ వాటర్ పేరున దోపిడీకి తెరలెపారు.జిల్లా కేంద్రం సంగారెడ్డిలో సదాశివపేట మున్సిపాలిటీలో పదుల సంఖ్యలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఏ ఒక్క మినరల్ వాటర్ ప్లాంట్ ప్రభుత్వం అనుతులు ఉండవు. ఇంట్లో ఉన్నా బోర్లను సైతం తోడేస్తున్నారు. అన్నీ నామ మాత్రం అనుమతులు చూపి నీళ్ల మాఫియా రెచ్చిపోయి నీటి దందాను కొనసాగిస్తున్నారు. ఓ వైపు ప్రభుత్వం అధికారులు భూ గర్భ నీటి శాతం పడి పోతున్నాయి హేచ్చరిస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం భూ గర్భ జలాలు అడుగంటి పోతున్నవని నివేదికలు తెలుపుతున్నాయి. వాటిని నీటి మాఫియా పట్టించు కోవడం లేదు. సంబంధిత అధికారులు మాత్రం మామూళ్ళ మత్తులో జోగు తున్నారు. ప్రభుత్వం పటిష్ట చర్యలు చెపట్టాలని మేధావి వర్గాలు అభిప్రాయం వ్యక్త పరుస్తున్నారు. ప్రభుత్వం సూచనలు ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. సంబంధిత అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో తెలియటం లేదనే వాదనను వినిపిస్తున్నారు. అధికారుల తీరుపై ప్రజలు అగ్రహం వ్యక్తం చేసినా పట్టించు కోక పోవడం పట్ల పలు అనుమానాలకు తావునిస్తున్నాయి. సంగారెడ్డి సదాశివపేట పట్టణాల్లో పుట్ట గొడుగుల్లా మినరల్ వాటర్ ప్లాంట్ లు పుట్టు కొస్తున్నా సంబంధిత అధికారుల గాఢ నిద్రలో ఉండటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.నీటి మాఫియా సులభంగా అతి తక్కువ ఖర్చుతో అధికంగా డబ్బులు సంపాదించ వచ్చు నేనే ధిమా తో వాటార్ ప్లాంట్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. నీటి మాఫియా ఇంట్లో వాడుకునే బోర్ల నీటిని మినరల్ వాటార్ క్యాన్ రూపంలో అమ్ము కొని సొమ్ము చేసుకోట్టున్నారు.ఏ మినరల్ వాటర్ ప్లాంట్ లో కనీస శుద్ధి కారక ప్రమాణాలు పాటించటం లేదు అనేది నిత్య సత్యం.నిత్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా సబంధిత అధికారులు ఘుడా నిద్రలో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మినరల్ వాటర్ ప్లాంట్ యాజమానూలు స్వంత లేబుల్ పేరును పెట్టుకొని చెలమని చేస్తూ సొమ్ము చేసు కోట్టున్నారు.వేసవి కాలం రెండు నెలలు ఉండటంతో పల్లెల్లో పట్టణ ప్రాంతల్లో ఎక్కడ పడితే అక్కడ మినరల్ వాటర్ ప్లాంట్ నెల కోల్పోతున్నారు. వాటర్ శుద్ధి చేయక పోయిన ట్యాంక్ స్టోరేజ్ చేసి అమ్ముతు సొమ్ము చేసుకుంటున్నారు. 20 లీటర్ల కూల్(చల్లటి నీటి బాటిల్స్) కు 40 రూపాయలు 10 రూపాయిలకు నార్మల్ వాటర్ బాటిల్ అమ్ము తున్నారు. ఇంటి అవసరాలకు ఉపయోగం కోసం బోర్లల్లో నిలువ ఉన్న వాటర్ ఫిల్టర్ చేశామని తెలుపతూ అమ్ము కోవడమే పనిగా పెట్టు కొన్నారు. డోమెస్టిక్ కరెంట్ మీటర్లను కమర్షియల్ గా వాడుకొని విద్యుత్ చౌర్యం పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు అవసరాలను గుర్తించిన నీటి మాఫియా జనం సొమ్ము దోచేస్తున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ యాజమాన్యాలు నీటిలో అనేక కెమికల్స్ కలిపి అమ్ముతున్నారు. ఆ కెమికల్ వాటర్ త్రాగిన జనం అనారోగ్యాల పాలావుతున్నారు పట్టించు కునే నాథుడు లేక పోవడం పై విచారం వ్యక్తం చేస్తూన్నారు.ప్రభుత్వ నిబందనల ప్రకారం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నియమాలు ఉన్నా ఏ ఒక్క మినరల్ ప్లాంట్ యజమానులు పాటించడం లేదు.ప్రతి మినరల్ వాటర్ ప్లాంట్ లో మైక్రో టెస్టింగ్ ల్యాబ్ ఉండాలి.ఏయిర్ కండిషన్ తో ప్లాంట్ కేమిస్ట్ కలిగి ఉండాలి.బి ఐ ఎస్ నిబంధనల ప్రకారం ప్లాంట్ స్టేయిన్ లెస్ స్టిల్ తో ఉండాలి. ప్రతి మూడు నెలలకు ఓ సారి తనిఖి రిపోర్టు కలిగి ఉండాలి. ఏ ఒక్క ప్లాంట్ లో తనిఖీ రిపోర్టు ఉండటం లెదు.మినరల్ వాటర్ బాటిల్స్ కూడా అనుమతులు తీసుకోవాలి. ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా నీటిని బాటిల్స్ నింపి అమ్ము తున్నారు.బోరు నీటిని క్లోరిజినేషన్ చేయాలి ఆ తరువాత ఇసుకలో ఫిల్టర్ చేయాలి. మినరల్ కలిపి మైక్రోబయేలజిస్ట్ ద్వారా నమూన సేకరించి టెస్ట్ లు చేయాలి. నియామాలు పాటించని వాటర్ ప్లాంట్ పై 1954 చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలి.జిల్లా ఫుడ్ అధికారులు మున్సిపల్ అధికారులు గ్రామ పంచాయితీ అధికారులు తనిఖీ చేసిన దఖలాలు లేవు.బాటిల్స్ ఉంచిన నీళ్లు రెండు రోజుల్లో చిన్న చిన్న క్రిముల రూపంలో బయటకు వాస్తున్నాయి.ఈ నీటిని సేవించచాడం తో అనేక రోగాలు వస్తున్నాయని వైద్యులు హేచ్చ రిస్తున్నారు. కలరా టైఫాయిడ్ జాండిస్ చర్మ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.నకిలీ వాటర్ దందా చేసే వాటర్ ప్లాంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్



**మేడ్చల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** శ్రీరామనవమిని పురస్కరించుకొని ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ ప్రధాన మార్కెట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మజ్జిగ, త్రాగు నీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శ్రావణ్, ఉపాధ్యక్షుడు శేఖర్,కోశాధి కారి శ్రీధర్‌లు మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య యువజన సంఘ నేతలను అభినందిస్తున్నట్లు ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ పేర్కొన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు తన మద్దతుఎప్పుడుఉంటుందని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించు కోవాలని సీఐ కోరారు. అనంతరం యూత్ అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ ఆర్యవైశ్య యువజన సంఘంఆధ్వర్యంలోచలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తాము పిలవగానే వచ్చిన సిఐ హనుమాన్ గౌడ్ కు ఆర్యవైశ్య సంఘం పెద్దలకు ,సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు శ్రావణ్, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు రాగం సంగీత ,ప్రధాన కార్యదర్శి సునీత కోశాధికారి సవిత, నీలిమ, స్వప్న మున్సిపల్ అధ్యక్షులు సఖిలం చంద్ర మౌళి, సఖిలం వెంకటేష్ లతో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కజ్జం నాగేష్, కోశాధి కారి లింగ అవినాష్ ఉపాధ్యక్షులు అఖిల్,పురం సందీప్, అరుణ్ ,దేమ బాలేష్, నాగేష్, హరీష్, శ్రీకర్,మనిసార్ధక్, లింగ వినయ్,అమర్, నాగేందర్, ప్రణవ్, వరుణ్, సాత్విక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి

### సీతాఫల్మండిలో జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



**సికింద్రాబాద్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యంగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పరిస్థితి నేడు ఆగమ్యగోచరంగా మారిందని, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఏప్రిల్ 13వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, టి యు జేఏసీ సెక్రెటరీ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, చర్చల చంద్రన్న ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు బ్రహ్మం, చికోటి శ్రీనివాస్, భాస్కర్, శ్రీనివాస్, మహేందర్, మున్నూరు చందు,కల్పన కే రాజేంద్రప్రసాద్, యశ్వంత్ మద్దెర్ల కిరణ్, గిరి గౌడ్, మాణిక్యం, శ్యామ్, శ్రీనివాస్ గౌడ్ ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు వేదిక డోలక్ యాదగిరి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యంతోనే దీర్ఘాయువు

### నాంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.నాజియా



**హైదరాబాద్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ప్రజలు శారీరకంగా మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే దీర్ఘాయువుగా జీవనం గడపగలరని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా స్పష్టం చేశారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అనుసరించి అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నవజాత శిశువు భూమిపై పుట్టినప్పటి నుండి, పండు ముసలి వరకు ప్రభుత్వాసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని గుర్తు చేశారు. డాక్టర్లు ప్రజలకు ఆరోగ్యం పై, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సేవలపై అవగాహన కల్పించినప్పుడు శ్రద్ధగావిని ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. అదేవిధంగా డాక్టర్లు సూచించిన ప్రకారం జీవన శైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్య నియమావళిని పాటించాలని పునరుద్ఘాటించారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు సందర్శించి, డాక్టర్లను సంప్రదించి నాణ్యమైన వైద్య సేవలు పొంది ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## పారదర్శకంగా అందుతున్న ప్రభుత్వ పథకాలు

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం లబ్ధిదారులకు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు పిట్ట నాగేంద్రం, పిట్ట రాములు, రాంపోగు ఆంజనేయులు,సంధ్య పోగు రాజు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రతతోనే పదిలంగా ఆరోగ్యం

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు



**గోకవరం, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** గోకవరం మండలం పి.హెచ్.సి జి.కొత్తపల్లి ఆధ్వర్యంలో వైద్యాధికారి డా.తిరన్ అధ్యక్షతన ఆరోగ్య విస్తరణాధికారి డి.ఎన్.మూర్తి సమక్షంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమములు నిర్వహించి ప్రజలకు, విద్యార్థులకు నేటి థిమ్ ఆరోగ్య కరమైన ప్రారంభం – ఆశాజనక భవిష్యత్ అని ప్రతీ ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు వీరలంకపల్లి డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ప్రిన్సిపాల్ మంజులావేణివాణి సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరూ ఆరోగ్యం గా ఉండాలంటే మితాహారం, తగినంత వ్యాయామము సరయిన ఆరోగ్య అలవాట్లు కలిగి యుండాలని తెలిపారు. డా.తిరన్ గురుకుల పాఠశాల విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి గుడ్ హాబిట్స్, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.రామలక్ష్మి, డా.ఝాన్సీ, హెచ్.వి.రాజేశ్వరి,హెడ్ నర్స్ లీల, ఎమ్.ఎల్.హెచ్. పి.లు రమ్య,అరుణ,మ్యోనిక,హెల్త్ అసిస్టెంట్లు పవన్, రమణ ఏ.ఎన్. ఎమ్.నాగలక్ష్మి, ఫార్మసిస్ట్ ప్రసాద్, హాస్టల్ హెచ్.ఎస్.మహాలక్ష్మి ఆశాలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం ఏర్పాటు



**కోరుకొండ, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల వ్యవసాయ కళాశాల, రాజమహేంద్రవరం విద్యార్థులు ఆర్ ఎ డబ్ల్యు ఈ పి ప్రోగ్రామ్ లో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించే జాతీయ సేవా పథకం ప్రత్యేక కార్యక్రమం కోరుకొండ మండలం, శ్రీరంగ పట్నం గ్రామం లో జరుగుతుంది. దీనిలో భాగంగా సోమవారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా.డి.శ్రీనివాస్ మాట్లాడుతూ మూగజీవుల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సేవలు అందిస్తున్న వెటరినరీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. మూగ జీవులలో వచ్చే జబ్బులు గుర్తించి సకాలంలో వైద్యం చేయడం ద్వారా జంతువులను కాపాడుకోవచ్చని అన్నారు. అనంతరం గ్రామంలో పశు వైద్యుడు డా. రాజశేఖర్ మాట్లాడుతూ పశువులలో సాధారణంగా వచ్చే జబ్బులు, వాటిని గుర్తించే లక్షణాలు నివారణ మార్గాల గురించి రైతులకు వివరించారు. విద్యార్థులకి అవగాహన కార్యక్రమం నిర్వహించి వారు తమ ఇళ్లలో ఉండే జంతువులను ఎలా సంరక్షించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ శేఖర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ ఆఫీసర్ డా.హెచ్.శ్రీనివాస్, డా.సునీత, వర్ధమాన్, వెటరినరీ అసిస్టెంట్ చైతన్య, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మారంలో జోరుగా ఇసుక దందా

### రెండు ఇసుక కుప్పలు స్వాధీనం చేసుకున్న ఎమ్మార్వో



**ధర్మపురి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో అక్రమంగా ఇసుక దంద జోరుగా సాగుతుంది. నర్సింగాపూర్ గ్రామ శివారులోని అక్రమంగా ఇసుకను డంపింగ్ నిలువ చేస్తూ వివిధ మండలాలకు చేరవేస్తున్నారు. సోమవారం రోజున తాసిల్దార్ ఎండి వకీల్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరలక్ష్మి అక్రమంగా నిల్వ ఉంచిన రెండు ఇసుక కుప్పలను పరిశీలించి స్వాధీన పరుచుకున్నారు.



శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి అచ్యుతారెడ్డి మార్గ్ లో మజ్జిగ ప్యాకెట్లను అంద చేశారు. ప్రతి సంవత్సరం తాము విశేషమైన రోజుల్లో మజ్జిగ వితరణ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భార్గవ,రమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

*-విద్యానగర్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):*

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

### పీర్జాదిగూడ మున్సిపల్ మాజీ మేయర్ వెంకట్ రెడ్డి



**పీర్జాదిగూడ, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న సేవ్ హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి,మాస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పోస్టర్ విడుదల



**మేడ్చల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** వాహనదారులు ప్రతి ఒక్కరూ తమ విధిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆటో డ్రైవర్లతో కలిసి వాల్ పోస్టర్ ను విడుదల చేయించారు. మద్యం సేవించి బండి నడపడం, రాంగ్ రూట్లో బండి నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడపడం, సిగ్నల్స్ జంప్ చేయడం, మైనర్ కు బండి ఇవ్వడం, సెల్ ఫోన్ వాడుతూ బండి నడపడం, వేగంగా బండి నడపడం, ఇతర వాహనాల వరుసలలో బండి నడపడం లాంటి ఉల్లంఘనలు చేసి వ్యక్తుల మరణానికి కారణమైతే అలాంటి వారిపై సెక్షన్ 105, 2023 ప్రకారం పది సంవత్సరాలపాటు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఎర్ర విజయరావ్, నర్సింగరావు, మల్లేష్ యాదవ్, ఖాన్ భాయ్, జాంగిర్ భాయ్, గణేష్, రాజు, ఇస్మాయిల్, హరిజిద్ భాయ్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో బిజెపి స్వచ్ఛభారత్: శైలజ



**మేడ్చల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ నిర్ణయించిన మేరకు సోమవారం మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జెల్లి శైలజ ఆధ్వర్యంలో మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి,కళాశాలలో ముళ్ళ పొదలు,పెద్ద ఎత్తున పేరుకుపోయిన చెత్తను బిజెపి నాయకులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వల్ల సంక్రమించే వ్యాధులను నివారణ చేయడం ద్వారా సంవత్సరానికి దాదాపు 20 వేల కోట్ల రూపాయలను ఆదా చేయ గలుగుతామని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం ద్వారా దేశ అభివృద్ధికి దోహదం చేసుకోగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,జకట ప్రేమ్ దాస్,లవంగ శ్రీకాంత్,శ్రీనివాస్ గౌడ్,హేమలత రెడ్డి,వెంకటేష్ ముదిరాజ్,నర్సింగ్ రావు,బాబురాజ్,యువ నాయకులు రాగం అర్జున్,వంశీధర్ రెడ్డి, గౌలీకర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 నుండి డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర




### డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దయ్యాల మల్లేష్

**భువనగిరి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి వద్దు మన ఆరోగ్యం ముద్దు, ఆన్లైన్ బెట్టింగులు వద్దు మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలోమీటర్లు 55 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా సహాయ కార్యదర్శి దయ్యాల మల్లేష్ అన్నారు. ఆదివారం హనుమాపురం గ్రామంలో సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులు యువత ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక కుటుంబాలు గడవక వారి జీవితాలను దినదిన గండంగా గడుపుతూ ఇలాంటి డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న యువత పరిస్థితి మాత్రం రాష్ట్రంలో జిల్లాలో రోజురోజుకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది తప్ప ఎక్కడ కూడా ప్రభుత్వాల నుండి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టడం లేదని వారు అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆర్భాటపు ప్రచారాలు తప్ప ఆచరణలో మాత్రం ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోటకూరి నాగరాజు, ప్రశాంత్, సురేష్, ఉపేందర్ ,మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ



**వలిగొండ, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి పాఠశాలలో ఐఐటీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఒకప్పుడు ఐఐటి అనేది పట్టణాలకు, మాత్రమే పరిమితమై చాలా వ్యయంతో కూడుకున్న చదువుగా ఉండేది. ఇప్పుడు దానిని మండల స్థాయికి తీసుకొచ్చిన ఘనత గాయత్రి పాఠశాల యజమాన్యానికే దక్కింది అని ఈ సందర్భంగా వారిని అభినందించారు. రానున్న రోజుల్లో పోటీ ప్రపంచానికి తట్టుకొని నిలబడేటట్లు విద్యార్థులకు ఐఐటి ఎంతో సహాయ పడుతుంది అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పాఠశాల చైర్మన్ తవుటం నరహరి ,వైస్ చైర్మన్ పనుమట్టి మురళీధర్ రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి యాదిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కొంతం బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకూర్ల వెంకటేశం, ప్రిన్సిపల్ అనురాధ, ఐఐటీ ఉపాధ్యాయులు ముత్యాల స్వామి, సాయి తేజ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ఫాతిమా నగర్ లోని వడ్డేపల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం దగ్గర వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ మహాత్మా గాంధీ స్మారక వైద్యశాల రక్తనిధి కేంద్రం వరంగల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయంలో అవసరమైన వారికి రక్తానికి కొరత లేకుండా చూడాలని లక్ష్యంతో స్వచ్ఛందంగా రక్తాదానం చేయాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సేవ చేయాలనే ధ్యేయంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు అన్నీ దానాల్లో కల్లా రక్తదానం మహత్తర పుణ్య కార్యం అని రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు భారతదేశంలో ప్రతి రెండు సెకన్లలో ఒక వ్యక్తికి రక్తం అవసరం పడుతుంది ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్ తక్కలపల్లి సాగరిక రావు మేజిషియాన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ కార్పొరేటర్ నాగరాజు మండల సమ్మయ్య నాయిని లక్ష్మా రెడ్డి కూరాకుల భారతి లహరి అనుకోటి పున్నం శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతం వీడి జన జీవన స్రవంతిలో కలవండి



- **లొంగిపోయిన మహిళకు నాలుగు లక్షల రివార్డు అందజేత**
- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** మావోయిస్టులు అజ్ఞాత వీడి జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. గత ఫిబ్రవరి 21న వరంగల్ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే అలియాస్ జెన్నీకి ఆమెపై ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల రివార్డును వరంగల్ పోలీస్ కమిషనర్ లొంగిపోయిన మహిళా మావోయిస్టుకి అందజేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అడవి బాట పట్టిన మావోయిస్టులు హింసను వదిలి జనం మధ్యలోకి రావాలని లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలనుఅందుకొనిమీకుటుంబాలతోప్రశాంతంగా కొనసాగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ఏసీపీ లు జితేందర్ రెడ్డి తిరుమల్ కాజీపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## వేలంకలో ఘనంగా పల్లె పండుగ

### 20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల



**కిర్లంపూడి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమం పండగ వాతావరణంలా కొనసాగుతుంది. సోమవారం కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం తీసుకుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, చదరం చంటిబాబు, తూము కుమార్, కాళ్ల వెంకటేష్, గండే చెల్లారావు, ఇంటి చేల్లారావు, బేతాళ వీరబాబు, బేతాళ బాబ్జి, సర్పంచ్ రాయుడు స్వామి, ఉప్పు రామకృష్ణ, జి.రమణ, ఇంటి తమ్మాజీ అధిక సంఖ్యలో వేలంక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణరావు జన్మదిన వేడుకలను గన్నేరువరం మండల కేంద్రంలో బీఆరెస్ పార్టీ గన్నేరువరం మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మణ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బద్దం తిరుపతి రెడ్డి, పారువెల్ల గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల రాములు, జాలి లింగారెడ్డి, గంప మహేశ్, సమ్మెట అనిల్, మధు, వెదిరె పరశు రాం, పిట్టల రాములు, సాంబయ్యపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు అన్నాడి భగవాన్ రెడ్డి, నల్లగోని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

*-గన్నేరువరం, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):*

## చిలుకానగర్ లో బిజెపి ఆవిర్భావ వేడుకలు






**చిలుకానగర్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు పి. రామ్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో చిలుకా నగర్ డివిజన్ లోని బ్యాంక్ కాలనీ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ మాజీ కౌన్సిలర్ గొంగులూరి శ్రీనివాస్ శర్మ, పుప్పాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని ప్రతి కార్యకర్తకు అండగా నిలబడి వారిని ఉత్తేజ పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలుకుల యాదగిరి. పురుషోత్తం రెడ్డి, అశోక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సురేందర్ గుప్తా, శ్రీకాంత్, మల్లారెడ్డి, పాండు, బిక్షపతి రాజు, రామిరెడ్డి, ఆది, స్టాలిన్, రాజేష్, వంశీ. దీపక్ ఉపేందర్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మనబస్తీ మనబడి అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష



**వరంగల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం మన ఊరు మనబడి మన బస్తీ మన బడి పథకం కింద మంజూరు అయిన పనులు పెండింగ్ సమస్యలపై సంబంధిత ఇంజనీర్ శాఖల అధికారులు ఎంఈవోలు లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డి ఆర్ వో విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్లు పాల్గొని ఏంఓ ఎంబీ పనుల పెండెన్సీ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మనబడి కింద మంజూరు అయిన పనుల వివరాలు అడ్మినిస్ట్రేషన్ మంజూరు పూర్తి వివరాలతో ఎంబిలు సమర్పించ వలసిందుగా ఎంఈఓలు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఇ ఈ ఇజ్జగిరి, ఆర్ అండ్ బి ఈ ఈ సంబంధిత శాఖల అధికారులు స్కూల్ హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.




బోడుప్పల్ పద్మశాలి సంఘం కార్యాలయానికి రాష్ట్ర నాయకులు వి.రాజ్ కుమార్, గ్రేటర్ నాయకులు పి.వెంకటేశం, ఎన్.శంకర్, జె.స్వామి తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు సంఘం బలోపేతం చేసేందుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వారిని సంఘం నాయకులు. కార్యవర్గ సభ్యులు కలిసి శాలువాలతో సన్మానించారు.

*-బోడుప్పల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):*

## ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత: కలెక్టర్



**విశాఖపట్నం, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ కు సంభందించి సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన గ్రీవెన్స్ జరిగింది. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కే.మయూర్ అశోక్ వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై 447 వినతులు అందాయి

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



**వికారాబాద్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలో పల్లె దవాఖానాలలో, బస్తీ దహఖానలలో, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రామయ్య గూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి బోరును ప్రారంభించిన ఎంపీడీవో



**బెల్లంకొండ, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో గృహ అవసరాల నీళ్ళ కోసం ఏర్పాటు చేసిన బోర్ ను మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి, ఎంపీడీవో వెన్న హనుమారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీనవర్గాల వారికి వెన్నుదన్నుగా ఉంటారని, పేదల సంక్షేమం అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, గ్రామంలో నెలకొన్న సమస్యలను పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ దృష్టికి తీసుకువెళ్తే సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా తాము పడుతున్న నీటి కష్టాలను తీర్చడంతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు, కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామరెడ్డికి ఎస్సీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవోపీఆర్డీ వెంకటగిరి రెడ్డి పంచాయతీ కార్యదర్శి వసంతరావు,ఏసు, గ్రామ పెద్దలు బద్దూరి సుబ్బారెడ్డి, చావలి రామకృష్ణ, దుగ్గి కృపారావు చింతపల్లి అచ్చయ్య, దుగ్గి నాగరాజు, దుగ్గి నాగేశ్వరరావు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే ప్రగతికి సోపానం

### ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్



**క్రోసూరు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ఆరోగ్యమే ప్రగతికి సోపానము అని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన మండల కేంద్రంలో క్రోసూరు పిహెచ్సి మాట్లాడుతూ ఆరోగ్యమే ఆనంద మహాభాగ్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ప్రకారం శారీరక, మానసిక, సామాజిక భావోద్వేగా సమతుల్యత మాత్రమే సంపూర్ణ ఆరోగ్యమని, కేవలం జ్వరం లేకపోవడం ఆరోగ్యం కాదని వివరించడం జరిగింది. ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పలు ఇతర సంస్థలు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2025 ను ఆరోగ్యమే ప్రాధాన్యం, ఆరోగ్యమే భవిష్యత్తు ఆశ, (హెల్దీ బిగినింగ్: హోప్స్ ఫ్యూచర్) అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నాయి అన్నారు.

# బొందుగులలో వెంకటయ్య పదవి విరమణ సభ

### ఉపాధ్యాయుడు వెంకటయ్య కు ఘన సన్మానం



**రాజపేట, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** రాజపేట మండలం బొందుగుల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఇప్ప వెంకటయ్య పదవి విరమణ వీడ్కోలు అభినందన సభను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ మాట్లాడుతూ బొందుగుల గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు ఇప్ప వెంకటయ్య అని కొనియాడారు. పదవి విరమణ పొందడం చాలా సంతోషం. బాధాకరమైన విషయం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గడసందుల మధుసూదన్ కుంట్ల అమరేందర్ రెడ్డి జిల్లా పిఆర్టి యు ఎస్ అధ్యక్షులురాజపేట ఎంఈఓ చంద రమేష్. ఎంపీడీవో నాగమణి ఎమ్మార్వో ఎస్ వెంకట్ రెడ్డి బొందుగుల సంధ్యారాణి ఉపాధ్యాయులు కే రాజేశ్వరి ఆర్ అఖిల విద్యా వాలంటరీ సువర్ణ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుజంగిటి, కృష్ణ స్కూల్ కాంప్లెక్స్ కొంపెల్లి కే మనోజ్ కుమార్ స్కూల్ కాంప్లెక్స్ రాఘపురం జే ప్రభాకర్ జడ్.పి.హెచ్.ఎస్.బొంధుగుల ఎం.శివకుమార్ జడ్.పి.హెచ్.ఎస్ పారుపల్లి ఎస్ జయంతి రిటైర్డ్, బల్ల దామోదర్. బొమ్మ కంటి బాలరాజ్ పెంటపర్తి మాదవే రెడ్డి. జడ్పీహెచ్ఎస్ రాజపేట బొందుగుల మాజీ ,ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి బిజెపి మండల కన్వీనర్ షాపురం ,శ్రీశైలం గౌడ్. గ్రామ ప్రజలు ప్రముఖులు ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఇప్ప వెంకటేశ్వర్లు దంపతులను గజమాలతో సన్మానం చేశారు.

# కిడ్నీ బాధితుడికి సీఎం సహాయ నిధి



### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** పెనుమూరు మండలం చిన్న కలికిరి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ బూత్ కన్వీనర్ ఆర్ చిట్టికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు బాసటగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందిన 1,86,210 రూపాయల చెక్కును, సోమవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో అందించి, బాధితుడికి అండగా నిలిచారు.పార్టీ బలోపేతానికి పనిచేయడంతో పాటు, ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ బాధ్యతతో సేవ చేసే నాయకులు, కార్యకర్తలకు అటు పార్టీ, ఇటు ప్రభుత్వం చేయూత నివ్వడంలో వెనకాడదన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారాయన. ఈ సందర్భంగా టిడిపి భూత్ కన్వీనర్ ఆర్.చిట్టి చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు పార్లమెంటు జిల్లా కార్యదర్శి రెడ్డెప్ప, పెనుమూరు మండలం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, టిడిపి యాదవ సాధికార సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ అశోక్, చిన్న కలికిరి మాజీ సర్పంచ్ భాస్కర్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుర్రప్ప నాయుడు తదితరులతో కలిసి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును ఘనంగా సత్కరించారు.



పేదరికంలో పుట్టి కష్టపడి చదివి న్యాయవాదిగా పట్టా సాధించిన గోల్నాక లక్ష్మీ నగర్ కు చెందిన తుంగపల్లి మల్లేష్ ను డిఎన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గోల్నాక డిఎన్ సేవాసమితి అధ్యక్షుడు డిఎన్ నర్సింగ్ రావు, ఆర్కే బాబు, ఆర్ఎస్ మహేష్, భూపతి లక్ష్మణ్, రైస్, బాల్ రాజ్ తదితరులు న్యాయవాది మల్లేష్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో మల్లేష్ రాణించి, గోల్నాక కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

*-అంబర్ పేట, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):*

## రామయ్య పల్లెలో సన్న బియ్యం పంపిణీ



**ధర్మపురి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం రామయ్య పల్లె గ్రామంలో ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు కోటా మహేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేయనున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్ హాజరై అర్హులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, ఖిలావనపర్తి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్ పోలు దాసరి సంతోష్, తాజా మాజీ ఉపసర్పంచ్ పంజాల లత శ్రీనివాస్, దొంగతుర్తి మార్కెట్ కమిటీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్వాల రాజేశం, లైశెట్టి రాములు, సముద్రాల మల్లయ్య, మార్క తిరుపతి, ఇంఛార్జి డీలర్ తిరుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# ఘనంగా సీతారాముల రథోత్సవం




**వలిగొండ, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని వర్కట్ పల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సోమవారం స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన రథోత్సవం ముగిసింది. అంతకుముందు పూలతో అలంకరించిన రథానికి ముందుగా అర్చకులు విశేష పూజలు జరిపారు. సీతారాముల వారిని ప్రత్యేక హారతులు ఇచ్చి రథాన్ని భక్తి భావంతో రామ నామస్మరణం చేస్తూ ఉత్సాహంగా రథాన్ని లాగారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా డప్పు చప్పుళ్ళు, సన్నాయి వాయిద్యాలు, కోలాట బృందాలతో స్వామివారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంధమల్ల ముత్యాలు, మాజీ సర్పంచ్ మీసాల శేఖర్, గౌరవ అధ్యక్షులు నాగెల్లి బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు కమిటీ మీసాల యాదయ్య, అనంత చారి, మాజీ సర్పంచ్ నాగేలి స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లోడే వెంకటేష్, గూడూరు రాంరెడ్డి, మీసాల రాజు, మీసాల నరేష్, గంధమల్ల సుధీర్, గుండు స్వామి, అవిశెట్టి లింగస్వామి, గంధమల్ల దానయ్య, కళ్లెం బుచ్చిరెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, గంధమల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంబగిరిస్వామి గోవిందా...గో..విందా..!

- స్వామి బ్రహ్మోత్సవాలను పట్టించుకోని దేవాదాయశాఖ
- కనిపించని ఆహ్వాన పత్రికలు గోడపత్రికలు
- ఈ నెల 8 నుంచి స్వామి తిరునాళ్ళు..
- ఏడవ తేదీన మంత్రికి అందిన ఆహ్వానపత్రం
- పర్యవేక్షణ దేవాదాయ శాఖదా... రాజకీయ నాయకులదా?





**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా ఎర్రమల కొండల్లో వెలిసిన భక్తజనకోటికి ఆరాధ్య దైవమైన శ్రీ సద్దలక్ష్మి కంబగిరి స్వామి దేవస్థానం విజయనగర సామ్రాజ్య కాలం నాటి చారిత్రక నేపథ్యం కలిగివుంది. ఎర్రమల కొండల్లో జక్కులేరు వాగు వద్దున శ్రీ విష్ణు అంశమైన కంబగిరిస్వామి ఉడుము ఆకారంలో స్వయంభుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా పూజలు అందుకుంటున్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖా పర్యవేక్షణలో ఉన్న ఈ దేవస్థానం కాలమహిమ ఏమో కానీ స్వయంగా భక్తులకు కోరిన వరాలను ఇచ్చే ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న కంబగిరిస్వామి ఇప్పుడు తానే ఏ గట్టునున్నానో తెలియక సంశయంతో కొట్టుమిట్టాడుతున్నారు. దేవాదాయ శాఖ రికార్డుల్లో ఈ దేవస్థానం నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం రాచర్ల గ్రామ పరిధిలో ఉండగా ఇందుకు సంబంధించిన మాన్యం, వంశపారంపర్యం ధర్మకర్తలు అవుకు మండల పరిధిలో ఉండటంతో దేవస్థానం పరిధి విషయం కొంత రాజకీయ వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ యేడాది ఫిబ్రవరిలో కోట్లాది రూపాయలతో పునర్నిర్మాణం చేసి చేపట్టిన నూతన ఆలయ ప్రారంభోత్సవం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరగవలసి ఉండగా అప్పట్లో కూడా దేవాదాయ శాఖ కార్యక్రమాల పట్ల మొఖం చాటేయడం అప్పట్లో ఇది కొంత రగడగా మరి అప్పటి ఆలయ ఈవోను దేవాదాయశాఖ ఉన్నతాధికారులు పక్కన పెట్టారు.ప్రస్తుతం బ్రహ్మోత్సవాల కోసం ఒక వారం రోజుల పాటు సుబ్బరాయుని కొత్తూరు దేవస్థానం ఈవోను తాత్కాలికంగా నియమించినట్లు సమాచారం. అయితే ఆలయ సమస్య మాత్రం చక్కబడలేదు.అందుకు నిదర్శనం ప్రతి ఏటా అత్యంత వైభవంగా జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలను సైతం జిల్లా దేవాదాయశాఖ అధికారులు చిన్నచూపు చూడటం. నిర్ణీతకాలంలో జరిగే ఆలయం హుండింలెక్కింపు, టెంకాయల వేలం కూడా వాయిదా పడ్డాయంటే ఆ శాఖ అధికారులు ఆలయం అభివృద్ధి పట్ల ఎంతటి నిర్లిప్తంగా ఉన్నారో తెలుస్తోంది. ఉమ్మడి కర్నూల్, నంద్యాల జిల్లాలోనే అనంతపురం జిల్లాలోను పెద్ద ఎత్తున భక్తులు కలిగిన కంబగిరిస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా చైత్రమాసంలో 5 రోజుల పాటు తిరు కళ్యాణోత్సవాలు పేరిట అంగరంగవైభవంగా జరగటం ఆనవాయితి. అయితే ఈ బ్రహ్మోత్సవాలను సైతం ఈరోజు వరకు దేవదాయ శాఖ పట్టించుకోకపోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయశాఖ నిర్వాకంతో అసలు ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయా లేదా అన్న విషయం కూడా సాధారణ భక్తులకు తెలియని సంశయంలో భక్తులున్నారు. బ్రహ్మోత్సవాలకు పది రోజుల ముందే దేవదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లను చూసుకొని ఆహ్వాన పత్రికలు గోడపత్రికలను ముద్రించి గ్రామ గ్రామాన గోడపత్రికలను అంటించవలసి ఉండగా ఇప్పటివరకు ఏ గ్రామంలో కూడా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలు కనబడటం లేదు. ఇదే సమయంలో దేవదాయశాఖ తరపున ముద్రించే ఆహ్వాన పత్రికల సైతం ఆలస్యంగా ముద్రించటం విశేషం. స్వయంగా రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఉత్సవాలు రేపటి నుంచి ప్రారంభమవుతుండగా 7 తేదీన సాయంత్రం (సోమవారం) ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేయడం బట్టి చూస్తే దేవాదాయ శాఖ అధికారులు ఎంతటి నిర్లక్ష్యంగా ఉన్నారో తెలుస్తోంది.అంతే కాకుండా ప్రతి ఏటా జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు బనగానపల్లె, తాడిపత్రి, డోన్ ఆర్టీసీ డిపోల నుంచి భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడపాల్సి ఉండగా దేవస్థానం అధికారులు ఆర్టీసీ డిపోలకు ఎలాంటి సూచనలు చేయకపోవడంతో ఆయా డిపోల నుంచి ప్రత్యేక బస్సుల ఊసే లేదని తెలిసింది. ఇంతటి అయోమయ పరిస్థితిలో దేవదాయ శాఖ అధికారులు ఉండటంతో భవిష్యత్తులో ఈ ఆలయ అభివృద్ధి పట్ల, ఆలయానికి విచ్చేసే భక్తులు తమకు కలిగే సౌకర్యాల పట్ల దేవదాయ శాఖ అధికారులు ఏ మాత్రం న్యాయం చేస్తారో అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఏదేమైనా భక్తుల మనోవిష్టాన్ని మన్నించి దేవాదాయ శాఖ అధికారులు రాజకీయ నాయకులు ఉమ్మడిగా చర్చించుకుని ఆలయ అభివృద్ధికి పాటుపడాలని పలువురు కోరుతున్నారు.

## ఆదివాసీ గ్రామాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్




**చింతూరు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** చింతూరు మండలంలోని తుమ్మల గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్తూరు, లచ్చిగూడెం గ్రామాల్లో చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోకి అపరిచిత వ్యక్తులు ఎవరైనా వస్తే తమకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో చింతూరు చింతూరు ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 400 ఫిర్యాదులకు 190 పరిష్కారం



**చంద్రగిరి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు.మండలంలోని ఆది ఆంధ్ర,ఆది ద్రావిడ మరియు ఎస్టీ గ్రామాలను సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం అని పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులలో 400 ఫిర్యాదులు అందాయి.అందులో 190 సమస్యలను తీర్చగలిగారు. మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలని తెలియజేశారు.మండలంలో వీఆర్వో పోస్టులు 6 ఖాళీలు ఉన్నాయి.దానిపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. గ్రామాలలో స్మశాన వాటిక లకు దారి సమస్యలను త్వరితగతంగా పరిష్కరించాలని,స్మశాన వాటికకు స్థలాలు లేని పల్లెలకు ఒక నెలలోపు స్థలాలు ఎంపిక పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

## నాణ్యతలో రాజీ పడొద్దు: ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** మందలపల్లి సెంటర్ నుంచి దమ్మపేట జయలక్ష్మి థియేటర్ వరకు జరుగుతున్న సెంటర్ లైటింగ్, డివైడర్ పనులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యతలో రాజీ పడకుండా డివైడర్ నిర్మాణం చేయాలి అన్నారు. రెండు నెలల లోపు పనులు పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు.

## నగరపాలక చలివేంద్రాల్లో చల్లని త్రాగునీరు

### కమిషనర్ ఎన్.మౌర్య




**తిరుపతి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** వేసవిలో నగర ప్రజలు, యాత్రికుల దాహార్తిని తీర్చేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాల్లో చల్లని(కూల్)నీరు అందిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రామానుజ కూడలి వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం మధ్యాహ్నం కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలు, విచ్చేసే యాత్రికులకు వేసవిలో దాహార్తి తీర్చేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నగరంలోని 12 ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ చలివేంద్రాల్లో చల్లని(కూల్ వాటర్) త్రాగునీరు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. ఎవరైనా దాతలు ముందుకు వస్తె చల్లని మజ్జిగ కూడా అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని, దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్,డి.ఈ. లలిత తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చర్యలు

### ఏఎంసీ చైర్మన్ తలారి రాణి



**ముస్తాబాద్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం మోర్రాయిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడ్ల కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండల్ రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

---



**వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి కోసం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆశీస్సులతో డివిజన్ అభివృద్ధి కాజీపేట అభివృద్ధి ఎన్నడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇక ముందు కూడా కాజీపేట అభివృద్ధి కోసం మీ ఆశీస్సులు మాపై ఉండాలని కోరారు.**

*-వరంగల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):*

# ముడుపులు రాలేదని కూల్చివేతలు.. లంచం అందగానే కన్నెత్తి చూడని అధికారులు

- **నాడు ఆక్రమ నిర్మాణమని రంధ్రాలు చేసిన జిహెచ్ఎంసి**
- **నేడు తిరిగి నిర్మాణం చేపడుతున్నా మౌనవ్రతం**
- **చర్చనీయాంశంగా మారిన టౌన్ ప్లానింగ్ తీరు**


గోల్నాకలో అక్రమ నిర్మాణం కూల్చివేత

నిఘా ఎఫెక్ట్..

అంబర్ పేట జనవరి 29 (నిఘా న్యూస్) నిఘా తెలుగు దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించారు. గోల్నాక శాంతినగర్ లో అక్రమంగా భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు నిఘా దినపత్రిక దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు మంగళవారం నిఘా దినపత్రికలో 'సెట్ బ్యాక్ లేకుండా రహదారిపైనే బహుళ అంతస్తుల భవన నిర్మాణం' అనే శీర్షికతో వార్తా కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్యలు బుధవారం అక్రమ నిర్మాణం వద్దకు చేరుకుని సిబ్బందితో కూల్చివేత పనులను చేపట్టారు.

**అంబర్ పేట, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లోని శాంతినగర్ లో ఓ ఇంటి యజమాని చేపట్టిన ఆక్రమ నిర్మాణంపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై 'నిఘా' తెలుగు దినపత్రికలో "సెట్ బ్యాక్ లేకుండా రహదారిపైనే బహుళ అంతస్తుల భవన నిర్మాణం"అనే శీర్షికతో వార్త కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అంబర్ పేట సర్కిల్-16 అధికారులు గత జనవరి 28వ తేదీన ఈ ఆక్రమ నిర్మాణాన్నికూల్చి వేశారు. జిహెచ్ఎంసి చర్యలతో రెండు నెలల పాటు పనులను నిలిపివేసిన సదరు భవన యజమాని ఇటీవల తిరిగి పనులను ప్రారంభించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సెట్ బ్యాక్ లేకుండా సదరు యజమాని జి ప్లస్ టు అనుమతి పొంది నాలుగు అంతస్తుల భవనాన్ని, ఆపై పెంట్ హౌస్ ను నిర్మిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. ఫుట్ పాత్ పైనే సదురు యజమాని బోరింగ్ వేసి, రోడ్డుపైకి జరిగే మెట్లు నిర్మించి, జనవాసాల మధ్య కమర్షియల్ భవనాన్ని నిర్మిస్తున్నాడని స్థానికులు పేర్కొంటున్నారు. తమ ఫిర్యాదులపై, నిఘా పత్రికలో ప్రచురితమైన వార్త కథనంపై స్పందించిన అంబర్ పేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం పై భాగంలో స్లాబ్ కు డ్రిల్లింగ్ మిషన్ తో మూడు రంధ్రాలు చేసి వెళ్లిపోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



ఇప్పుడు తీరా సదరు భవన యజమాని రంధ్రాలను మూసివేసి, పై భాగంలో సెంట్రింగ్ చెక్క కొడుతున్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడంలేదని వారు మండిపడుతున్నారు. చుట్టూ ఆకుపచ్చ పరదాలు కట్టి వాటి మాటున పనులు చేపడుతున్నాడని వారు అంటున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల తూతూ మంత్రపు చర్యలపై వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అంది ఉంటాయని వారు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఆక్రమ నిర్మాణాన్ని చేపడుతున్న సదరు యజమానికి అండగా నిలబడి అధికారులపై ఒత్తిడి తెచ్చి పనులను ప్రారంభించినట్లు వారు పేర్కొంటున్నారు. దీనిపై తాము డిప్యూటీ మున్సిపల్య కమిషనర్ మారుతి దివాకర్, టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్యలకు ఫిర్యాదు చేసిన వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# కొల్లూరు శివాలయంలో బీర్ల అనిత పూజలు





**ఆలేరు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని శివాలయంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామిప్రభుత్వ విప్. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆదివారం దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో జరిగిన సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని ఆలయ వ్యవస్థాపకులు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి అతిథులను సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పూజారి నాగేశ్వరరావు కృష్ణ. రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం వెంకటస్వామి మాజీ జడ్పిటిసి వారి సతీమణి నీలం పద్మ కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి. కిసాన్ సెల్ కార్యదర్శి గాజుల, దశరథ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా గ్యాద పాక. దీపిక మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లలమర్రి శంకరయ్య మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# రామాలయంలో రెండవ రోజు బలిహరణ

### హనుమత్ సేవపై కొలువుదీరిన శ్రీ సీతారామచంద్ర స్వామి





**రంగశాయిపేట, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల 42వ డివిజన్ రంగశాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్నటు తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అర్చనలు నిత్య హౌపాసన వీధి అనంతరం బలిహరణ కార్యక్రమం ఎంతో విశేషంగా పాంచరాత్ర ఆగమ పద్ధతిలో జరిగింది. ఈ బలిహరణ కార్యక్రమంలో ఇంద్రాద్రి అష్ట దిక్పాలకులకు తృప్తిపరిచే విధంగా లోకంలో ఏ విధమైన ఉప ద్రవాలు సంభవించకుండా అతివృష్టి, అనావృష్టి బాధలు రాకుండా ఆయా దిశలలో ఉండే దిక్కులకు ఉండే టువంటి అధిపతులకు మంత్రో గద్య రాగ గీత తాళములతో బలి ప్రదానం చేయడం ఈ ఉత్సవాలలో ప్రత్యేకం. ఈ కార్యక్రమంలో వేద పండితులు బ్రహ్మశ్రీ వెల్లిదే భార్గవ్ శర్మ గద్య తాళములతో ఎంతో వైభవంగా బలిహరణ కార్యక్రమాన్ని భార్గవ శర్మ నిర్వహించారు. సాయంత్రం హనుమత్ సేవపై కొలువు తీరిన శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని కురుమ కర్ర సేవకులు వీధుల నుండి శావా మోస్తూ జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ స్వామివారి శావను ముందుకు తీసుకెళ్లారు. ఇండ్ల ముందు స్వామివారి శావ రాగానే స్వామివారికి రంగశాయిపేట లోని ఆడపడుచులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. కొబ్బరికాయలు కొట్టి కట్న కానుకలు స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ స్థల దాతలు వద్దిరాజు శ్యాంసుందర్రావు లక్ష్మీకాంతరావు ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు, ఈవో వెంకట్రావు 42 డివిజన్ కార్పొరేటర్ గుండు చందన కేడల జనార్ధన్ పద్మ మంతిని సునీత దేవాలయ ఉత్సవ కమిటీ శ్రీరామ భజన మండలి సభ్యులు కురుమకుల కరసేవకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వ వైఖరి సరికాదు

### ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్




**ఖమ్మం, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వ వైఖరి సరి కాదని అనేక మంది అర్హులకు రేషన్ కార్డులు రాకుండా చేసే ప్రయత్నం జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు.రకరకాల కారణాలతో రేషన్ కార్డులను అడ్డుకునే ప్రయత్నం జరుగుతుందన్నారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ నగర సమితి సభ్యుల సమావేశం సోమవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగింది.సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో సురేష్ మాట్లాడుతూ,గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు రేషన్కార్డులను ఇవ్వలేదని ఆయన తెలిపారు.ఇప్పుడు రేషన్ కార్డుల ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం అభినందనీయమే అయిన కార్లు,ఇతర వాహనాలు ఉన్నాయని రేషన్ కార్డులను అధికారులు నిలుపుదల చేయాలని చూస్తున్నారని మారిన పరిస్థితుల్లో కార్డులే బతుకు దెరువుగా మారాయన్న వాస్తవాన్ని గుర్తించాలని సురేష్ సూచించారు. నగరంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమన్నారు.ఇటీవల కాలంలో ఖమ్మం నగర జనాభా గణనీయంగా పెరిగిందని పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగాలని ఆయన కోరారు.ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి లేకుండా చూడాలని సురేష్ కోరారు.ఈ నెల 10వ తేదీన దివంగత సిపిఐ నేత, మాజీ శాసన సభ్యులు మహ్మద్ రజబ్లీ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు సురేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, కార్పొరేటర్ బి.జి క్లైమెంట్,పోటు కళావతి,మహ్మద్ సలాం, మిడికంటి వెంకటరెడ్డి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాస్, పగడాల మల్లేష్,ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ,తాటి నిర్మల, యడ్లపల్లి శంకరయ్య, యానాలి సాంబశివరెడ్డి, జ్వాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్ కు 59 వినతులు



**తిరుపతి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 59 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 8 మంది తమ సమస్యలు తెలుపగా,26 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణమాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ లు విచ్చేసి టిడిఆర్ బాండ్ల అవకతవకలకు పాల్పడిన వారిపై విచారణ జరపాలని, ఇవ్వాల్సిన వారికి పారదర్శకంగా అందజేయాలని కమిషనర్ ను కోరారు. వేశాలమ్మ గుడి వద్ద సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ నరసింహ ఆచారి కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

## అన్నా క్యాంటీన్ కోసం స్థలం పరిశీలించిన మంత్రి



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయడానికి రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోమవారం స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. పేదవాడి ఆకలి తీర్చడం కోసమే నూతనంగా అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో నిరుపేదలు ఆకలి కోసం ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతోనే అన్నా క్యాంటీన్ ను త్వరలోనే నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

## దాహార్తి నివారణకు చలివేంద్రాలు దోహదం

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు




**అల్వాల్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** వేసవికాలంలో దాహార్తి నివారణకు చలివేంద్రాలు దోహద పడతాయని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం ఓల్డ్ అల్వాల్ ఇందిరాగాంధీ సర్కిల్ వద్ద (ఆహార్ రెస్టారెంట్ ఎదురుగా) దివంగత గణేష్ గౌడ్ జ్ఞాపకార్థం సాయిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...రోజు రోజుకు ఎండలు పెరుగుతు న్నాయని ఈ కాలంలో ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి ఉపయోగ కరమైన ఇలాంటి చలివేంద్రా లను మరిన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్, అధ్యక్షుడు బొబ్బిలి సురేందర్ రెడ్డి, బల్వంత రెడ్డి, రాజసింహారెడ్డి, ఉదయ్, ఇన్చార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచం ఆరోగ్య దినోత్సవం




**చింతూరు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటి రెడ్డి మాట్లాడుతూ తల్లుల,నవజాత శిశువుల ఆరోగ్యం, మనుగడను పెంపొందించడానికి, నివారించదగిన ప్రసూతి, శిశు మరణాల గురించి అవగాహన పెంచడానికి ప్రపంచవ్యాప్త పిలుపు ఇచ్చారు. గర్భధారణ సమయంలో అధిక నాణ్యత సంరక్షణ మహిళలు, శిశువులకు ప్రసవానంతర సంరక్షణ ప్రాముఖ్యతను ఈ ప్రచారం అవశ్యకతను చెబుతుంది. ఏ తల్లీ జన్మనిస్తూ మరణించకూడదు.. ఏ బిడ్డ జన్మిస్తూ మరణించ కూడదన్నారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్యకరమైన, సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి అవకాశం ఉన్న ప్రపంచం కోసం పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

---



గుండాల మండలం మండల కేంద్రంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పెద్దపరిశాల గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి సీసీ రోడ్డును ప్రారంభించారు. గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి సిసి రోడ్డును ప్రారంభించారు మర్రిపడిగా గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించారు. వెలమజాల గ్రామంలో సిసి రోడ్డును ప్రారంభించి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుండారం మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేప కృష్ణారెడ్డి. అనంతరం సర్పంచ్ దీనిశ్ రెడ్డి. గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలమజాల మెరుగుల ఉపేందర్ గౌడ్. మంద రాములు బుచ్చిరెడ్డి. సంఘీ వేణుగోపాల్ యాదవ్ బాలరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

*-గుండాల, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):*

# ప్రతి సాయంత్రం... మహనీయుల త్యాగాలను తెలుసుకుందాం రండి

**మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు**

**భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్**



**భువనగిరి, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** మన తలరాతలు మార్చిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు వివిధ రకాల వర్గాల వారిచేప్రతిరోజు మహనీయుల చరిత్రలను తెలుసుకోవడం కోసం రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈనెల ఐదవ తేదీ నుండి 14వ తేది అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని కోరారు. అదేవిధంగా దేశంలో వస్తున్న మార్పులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ పరం చేస్తున్నటువంటి వాటికి, జనాభా దామాషా ప్రకారం దళితులకు రిజర్వేషన్ల శాతం పెంచాలని వివిధ మన ప్రాంతంలో స్థానికంగా ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడం కోసం భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు బర్రె సుదర్శన్, దొనకొండ రాములు, సిరిపంగ శివలింగం, ఇటికల దేవేందర్ మాదిగ, బొంతల నర్సింగ్ రావు,నిలిగొండ సంపత్, నిలిగొండ శివ, దొనకొండ నర్సిహ్మ, దాసరి మధు, దాసరి నరసింహ, దాసరి లక్ష్మయ్య, దాసరి స్వామి, చిలువేరు రమేష్,కుర్రం పోచలు, దాసరి జైపాల్, బర్రె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు ప్రతిరోజు విషం మింగుతున్నారు

**కల్తీ ఆహారంపై చైతన్యంతోనే ఆరోగ్యాలు పదిలం**

**ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడిగా గాడిపల్లి**



**మహేశ్వరం, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** సమాజంలో నేడు ప్రతి రంగంలో కల్తీ జరుగుతున్నదని దీన్ని అరికట్టడానికి వినియోగదారులు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా కన్స్యూమర్ సివిల్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సునీల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా గాడిపల్లి పరమేశ్వర్ ను నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఆహార పదార్థాలలో కల్తీ జరుగుతున్నదని దీనివల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి రాజ్య మేలుతుందని చెప్పారు సమాజంలోని వినియోగ దారులు చైతన్యమైనప్పుడే మంచి జరుగుతుంది నాకేమి పట్టనట్లు వినియోగదారులు వ్యవరించకూడదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు వినియోగదారులు సహకరించినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దనిక రాష్ట్రం నుండి తాగుబోతుల రాష్ట్రంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దీనికి ప్రభుత్వం అనురిస్తున్న విచ్చలవిడి మద్యం అమ్మకాలు, బెల్టు షాపులు నిర్వహణ కారణమన్నారు. ప్రభుత్వ ఆదాయం నెపంతో ప్రజలను తాగుబోతులుగా తయారు చేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినియోగదారులు మేల్కొనవల్సిన అవసరం ఉందని పరమేశ్వర్ అన్నారు.

# ఇల్లందులో ఆగని మట్టి దందా

**రాత్రి పగలు తేడా లేకుండా యధేచ్ఛగా మట్టి తరలింపు**

**రెవెన్యూ మైనింగ్ పర్మిషన్ లతో పని లేదంటున్న వైనం**



**ఇల్లందు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం సత్యనారాయణపురం నుండి పలు గ్రామాలకు అక్రమ మట్టి దందా యదేచ్ఛగా పగలు రాత్రి తేడా లేదు.ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి దందా నిర్వహిస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. తవ్వకాలు చేపట్టాలంటే రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతి తీసుకుని రవాణా చెయ్యాలని నిబంధనలు ఉన్న అట్టి నిబంధనలను తుంగలో తొక్కి జెసిబి లతో ట్రాక్టర్లను నింపి అధిక రేట్లకు అమ్మేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని బహిరంగంగా స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళలో కూడా మట్టిని తరలిస్తూ మట్టి ట్రాక్టర్ల వెనక వచ్చే వాహనదారుల కళ్ళల్లో దుమ్ము ధూళి పడుతూ ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా మెయిన్ రోడ్డు నుండి వేరే గ్రామాలకు మట్టి తరలిస్తున్నా అధికారులు నిమ్మకు నిరెత్తినట్లుగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారుల స్పందించి మట్టి దళారులపై చర్యలు చేపట్టకుంటే కొండలు గుట్టలు కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. అక్రమంగా కొనసాగుతున్న మట్టి దందాపై జిల్లా స్థాయి అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

# చెయ్యెత్తిన కార్పొరేటర్..

## క్షమాపణలు చెప్పించిన ఎమ్మెల్యే

- అంబర్పేట బిఆర్ఎస్ లో కుమ్ములాటలు
- గోల్నాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఘటన



**అంబర్‌పేట, ఏప్రిల్ 7(నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ బీఆర్ఎస్ నాయకుల మధ్య గొడవలు తార స్థాయికి చేరాయి. ప్రధానంగా డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నేత, ఉద్యమకారుడు కారంగుల లింగారావుకు మధ్య నెలకొన్న వివాదం చివరకు తిట్టుకోవడం, కొట్టుకోవడం వరకు వెళ్ళింది.గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఈ గొడవకు వేదికగా మారింది. గత కొంత కాలంగా కార్పొరేటర్ విజయకుమార్, సీనియర్ నేత లింగారావులకు మధ్య కొన్ని విషయాలలో విభేదాలు తలెత్తి ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం లేదు. ఈ క్రమంలోనే వీరిద్దరూ సోమవారం ఉదయం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒకరికొకరు తారస పడడంతో గొడవ జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అంబర్ పేట డివిజన్ ప్రేంనగర్‌లో లింగారావు నివసించే ఏరియాలో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణానికి వచ్చారు. ఈ కళ్యాణానికి ఎమ్మెల్యే వస్తున్న విషయం ముందుగా నాయకులు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వలేదు. తన ఏరియాకు ఎమ్మెల్యే వస్తున్న విషయం తనకు ఎందుకు తెలపలేదని లింగారావు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇదే విషయమై బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ సైతం లింగారావును అడగడంతో తనకు కూడా సమాచారం ఇవ్వలేదని పది నిమిషాల ముందే తనకు తెలిసిందని ఆయన చెప్పాడు. అయితే ఈ సమాచార లోపం విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, సోమవారం ఎమ్మెల్యేను కలవడానికి వారంతా గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లామని అనుకున్నారు. ముందుగా లింగారావు, ఆ తర్వాత సిద్ధార్థ్ ముదిరాజ్ లు అక్కడికి వచ్చారు. అప్పటికే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ లోపల నుంచి బయటకు వెళ్లిపోతూ వీళ్లను గమనించాడు. అప్పటికే అక్కడ ఉన్న ఎమ్మెల్యే పీఏ భరత్ ను ఎందుకు సరైన సమాచారం ఇవ్వడం లేదని, ఎమ్మెల్యే వస్తున్న విషయం కూడా తమకు ఎందుకు చెప్పడం లేదని లింగారావు తదితరులు గట్టిగా ప్రశ్నించారు. అదే సమయంలో అక్కడే ఉన్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, లింగారావును ఏదో అనడంతో గొడవ మొదలైంది. ఆ లొల్లి కాస్తా డిష్యూం, డిష్యూం వరకు వెళ్లింది. ఇందులో ఒకరు చేయికూడా చేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. బయట జరిగిన గొడవను గమనించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బయటకి వచ్చి ఇద్దరికీ సర్ది చెప్పినట్లు తెలిసింది. ఒక పెద్ద మనిషిని పట్టుకొని ఇలా ఎందుకు మాట్లాడుతున్నావని కార్పొరేటర్ తో లింగారావుకు సారీ చెప్పించారు. అందరు కలిసి ఉండాలని మందలించారు. పది రోజుల క్రితం వీరద్దరి మధ్య చర్చలు జరిగాయి. రాజీకి వచ్చినట్లు వచ్చారు. కానీ మళ్లీ ఈ లొల్లి జరిగింది. ఇది ఇంతటితోనే ఆగుతుందో, లేక మరెంతదూరం వెళ్తుందో వేచి చూడాల్సిందే. ఇదిలా ఉండగా అన్ని డివిజన్ లోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. తమ డివిజన్ కు ఎమ్మెల్యే వస్తున్న విషయం తమకెవరు సమాచారం ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వచ్చి వెళ్లిన తర్వాత తమకు విషయం తెలుస్తుందని వారంటున్నారు.

# రూ. 219 కోట్ల... గిరిజన ట్రైకార్ రుణాలను రద్దు చేసిన ప్రభుత్వం

- ప్రశ్నించే వారిని నిర్బంధిస్తే పోరాటాలు ఆగవు
- ఛలో హైదరాబాద్ గిరిజన సంక్షేమ భవన్ ముట్టడికి పిలుపు
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం



**ఖమ్మం, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** ప్రజల పక్షాన పోరాడే వారిని నిర్బంధించి ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. గిరిజన ట్రైకర్ రుణాలు వెంటనే విడుదల చేయాలని గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో గిరిజన సంక్షేమ భవన్, హైదరాబాద్ ముట్టడి పిలుపులో మేరకు ముందస్తుగా వైరా పోలీసులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం తెల్లవారుజాము నుంచి గృహ నిర్బంధం చేసి అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజనులకు గత మూడు సంవత్సరాల క్రితం 30 వేలమంది గిరిజనులకు మంజూరైన 219 కోట్ల రూపాయల ట్రైకార్ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి గిరిజన నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టడాన్ని నిరసిస్తూ ఛలో హైదరాబాద్ వెళ్లే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అక్రమంగా గృహనిర్బంధం చేసి అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల పక్షాన పోరాడే వాళ్లను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకోవడం, పోలీసుల ద్వారా నిర్బంధం ప్రయోగించడం ఏమాత్రం మంచిది కాదని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలతో పాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యం కాపాడుతామని చెప్పి ఇచ్చిన మాటను నిర్బంధాల ద్వారా తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ప్రజా ఉద్యమాలు, పోరాటాలను, అరెస్టులు, నిర్బంధాలతో అడ్డుకోలేరని, ప్రభుత్వంలో మార్పు రాకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. భూక్యా వీరభద్రంను అక్రమ అరెస్టు, గృహనిర్బంధం చేయటాన్ని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా టౌన్, రూరల్ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న భూక్యా వీరభద్రంను సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ నాయకులు గుడిమెట్ల మోహన్ రావు, అమరనేని కృష్ణ సందర్శించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన నిర్వహించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

# 10కోట్లతో పర్యాటక కేంద్రాలుగా చెరువుల సుందరీకరణ





**పటాన్ చెరులో తిమ్మక్క ముత్తంగి ఎంక చెరువుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

**పటాన్‌చెరు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** పటాన్చెరు డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామ పరిధిలోని ఎంక చెరువులను హెచ్ఎండిఏ ద్వారా 10 కోట్ల 78 లక్షల రూపాయలతో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దు తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి రెండు చెరువుల వద్ద సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు. ముత్తంగి పరిధిలో ప్రజలకు ఆహ్లాద కేంద్రాలుగా ఉండేందుకు చెరువులను సుందరీకరణ చేపడుతున్నామని తెలిపారు. ప్రతి చెరువు కట్ట పైన సెంట్రల్ లైటింగ్ సిస్టం, గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు పార్క్, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నిధులు సరిపోని పక్షంలో సి ఎస్ ఆర్ ద్వారా మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎండిఏ చెరువుల విభాగం డిఈ రామకృష్ణ, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరువు పట్టణ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, సిల్వేరి శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, కిట్టు, రామకృష్ణ, యాదయ్య, ప్రభాకర్ గుప్తా, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

# చదివింది బిడిఎస్... స్కిన్ స్పెషలిస్ట్ వైద్య సేవలు

- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నఖిలీ కాస్మోటాలజీ క్లినిక్లు
- నకిలీ డాక్టర్లపై వైద్య శాఖ చర్యలు తీసుకోవాలి
- స్కిన్ స్పెషలిస్ట్ ఐ.ఎ.డి.వి.ఎల్ యాంటీ క్వాకరి కమిటీ చైర్ పర్సన్ డా. రజేత



**హైదరాబాద్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** చదివింది బి. డి. ఎస్ వైద్యం చేస్తుంది మాత్రం స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ గా దీంతో ప్రజలు ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా నష్టపోతున్నారని నగరంలోని సీనియర్ చర్మవ్యాధి వైద్య నిపుణులు, ఐ.ఎ.డి.వి.ఎల్ యాంటీ క్వాకరి కమిటీ చైర్పర్సన్ డాక్టర్ రజేతదామిశెట్టి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదివింది బి. డి. ఎస్ అయితే కాస్మోటాలజీ క్లినిక్ ల ఏర్పాటు చేసి, స్కిన్ వైద్య నిపుణులుగా వైద్యం అందించడం సరికాదని హెచ్చరించారు. నగరంలో ఈ తరహా క్లినిక్ లు అనేకం పుట్టుకొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య శాఖ ఉన్నత అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీరు తెలిసి తెలియని వైద్యం చేయడంతో ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నారని స్పష్టం చేశారు. వీరు ఇచ్చే స్టెరాయిడ్ ఔషధాలతో శరీరంపై దుష్ప్రభావం చూపుతుందని స్పష్టం చేశారు. వ్యాధి ఒకటైతే దానికి ఇచ్చే మందు ఇంకొకటి అనే చందంగా తయారైందని తెలిపారు. తగిన వ్యాధికి తగిన విరుగుడు ఔషధం ఇస్తేనే వ్యాధి నయమవుతుంది. కానీ వ్యాధి ఒకటైతే దానికి ఇంకొక ఔషధం ఇస్తే దుష్ప్రభావంతో అనేక అనారోగ్య సమస్యలు తప్పవని సూచించారు. చర్మవ్యాధి స్థాయిని బట్టి ఔషధాలు ఎంత మోతాదులో ఇవ్వాలి, ఆ మోతాదులను ఎంత కాలం పాటు కొనసాగించాలన్న విషయం వైద్యనిపుణులకే తెలుస్తుందని తెలిపారు. ఈ నైపుణ్యాలను వారు తమ వైద్యవిద్యాతో, అనుభవంతో పరిగణలోకి తీసుకుని వైద్య సేవలు అందిస్తారని వివరించారు. ప్రజలు సైతం ఆసుపత్రులకు వైద్యం కోసం వెళ్లే సమయంలో వైద్యశాఖ ఉన్నతాధికారుల అనుమతులు కలిగిన ఆస్పత్రి ఉందా లేదా అనే విషయాన్ని గమనించాలని కోరారు. ఆసుపత్రిలో సరైన వైద్య నిపుణులు ఉన్నారా, నకిలీ డాక్టర్లు ఉన్నారా అనే విషయాన్ని తెలుసుకుని, పరిశీలించి వైద్య సేవలు తీసుకోవాలని సూచించారు. నకిలీ డాక్టర్లపై నకిలీ క్లినిక్లపై వైద్య శాఖ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్లాస్టిక్ బాటిల్స్‌తో పర్యావరణ అనుకూల బెంచ్




**హైదరాబాద్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** పర్యావరణ బాధ్యతలో భాగంగా దేశంలోని ప్రముఖ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బ్రాండ్‌లలో ఒకటైన క్లియర్ ప్రీమియం వాటర్ రీసైకిల్ ప్లాస్టిక్ బాటిళ్లతో తయారు చేసిన బెంచీలను ఏర్పాటు చేసినట్లు క్లియర్ ప్రీమియం వాటర్ ఫౌండర్, సీఈఓ నయన్ షా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉపయోగించిన ప్లాస్టిక్ బాటిళ్లను పబ్లిక్ యుటిలిటీలుగా మార్చడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలపై లూప్‌ను మూసివేసి, పర్యావరణ ప్రయోజనాల కోసం నేరుగా నమూనాను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ డ్రైవ్‌తో విస్మరించిన బాటిళ్లను కూడా అర్థవంతంగా మిషన్ జీరో ప్లాస్టిక్ బాటిల్ వేస్ట్ సాధించవచ్చని ప్రపంచానికి చూపిస్తున్నామని చెప్పారు.

# 985 కోట్లతో.. గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం

- త్వరలో నియోజకవర్గంలో మరో వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు
- పదివేల కోట్లతో నిరుద్యోగ యువతకు రుణ సదుపాయం
- చెక్కుల పంపిణీలో వనపర్తిఎమ్మెల్యే



**పెబ్బేరు, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** వనపర్తి నియోజకవర్గంలో త్వరలోనే రూ.985కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పాలకులు వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువగా చేశారని, సమవుజ్జి గురించి మాట్లాడేవారు అవినీతిలో కాకుండా అభివృద్ధిలో సమవుజ్జిగా ఉంటే ఎంతో బాగుండేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు 15 నెలల కాలంలో 1000 కోట్ల అభివృద్ధి పనులు చేశానని మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని కొందరు నాయకులు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలను ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. నియోజకవర్గంలో నిర్మించిన ఏదుల రిజర్వాయర్‌తో ఒక్క చుక్క నీరు కూడా నియోజకవర్గానికి రాదని అలాంటి ఏదుల రిజర్వాయర్ నుంచి లింకు కెనాల్ ఏర్పాటుచేసి వనపర్తి నియోజకవర్గం లోని పలు మండలాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పదివేల కోట్ల రూపాయలతో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం రుణ సదుపాయం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో పలు మండలాలలో 30పడకల ఆసుపత్రులు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి నిరుపేద సైతం సంపన్నులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి ఒక్కరు రేషన్ షాపుల ద్వారా అందించే సన్న బియ్యాన్ని పొందాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.మహిళా అభ్యున్నత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుబడి ఉందని ఇందులో భాగంగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల బలోపే దానికి సంఘాలను భాగస్వామ్యం చేస్తూ ఆర్టీసీ బస్సుల కొనుగోలు చేపట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే మహిళల భాగస్వామ్యంతో 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులతో పాటు, మండలానికో అధునాతన పాఠశాలలను నిర్మించబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 207 లబ్ధిదారులకు 2,07,24,012 కోట్ల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. అదేవిధంగా 791 మంది సీఎం సహాయనిది లబ్ధిదారులకు 2,07,63000 విలువగల చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్దలు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## పేరు మార్పు కోసం విన్నపం

**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గుర్నాథపల్లి గ్రామానికి చెందిన పంతుల రఘుపతి తండ్రి నరసయ్య ఇంటి నెంబర్ 2-95 గుర్నాథ్ పెల్లి గ్రామం మండలం వలిగొండ జిల్లా యాదాద్రి భువనగిరి, జిల్లా పిన్508112.**

పైన పేర్కొన్న చిరునామాలో నాతోపాటు నివాసం ఉంటున్న మైనర్ 16 సంవత్సరాల వయసు గల నా మైనర్ బిడ్డ పంతుల సింధుశ్రీ (గతంలో పంతుల సింధు అని పిలుస్తారు) సహజ సంరక్షకుడు ని నేను, 2నా మైనర్ పిల్లల సరైన పేరు పంతుల సింధు శ్రీ అని కానీ అనుకోకుండా జరిగిన పొరపాటు వల్ల ఆ పేరు వివిధ పత్రాలు, రికార్డులలో పంతుల సింధు అని నమోదు చేయబడింది. అధికారిక రికార్డుల కోసం నా మైనర్ పిల్లల పేరును పంతుల సింధు నుండి పంతుల సింధుశ్రీ గా మార్చమని అభ్యర్థించడానికి నేను ఈ అపిడివిట్ ను దాఖలు చేస్తున్నాము.

**ఈ అపిడివిట్ ఉద్దేశం సంబంధిత అధికారులకు తెలియజేయడం మరియు అధికారిక గుర్తింపు కోసం కోరడమైనది.**


Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com